శ్రీ ర స్తు.

ఇదిభరతశాస్త్రంబు నభ్యసింపగోరెడు పిల్లవారలకు
సత్యంతోపయుక్తంబగునటుల, మృదుమధురవాక్యసమేతంబుగా
కోహాళ, అర్జున, నారదాది, భరతశాస్త్రంబుల బరిశీలించి,
రాజమహేంద్ర పురనివాసులగు

బ్రంహ్మశ్రీ వేదుల సీతారామ శాస్త్రులవారిచే

Vedula Seetarama Sastrulu

రచియింపబడిన

Bharata Sangrahamu

భరతసంగ్రహము

తదుక్త భావదర్పణ టీకాసమేతంబుగా

లేఖప్రమాద దోష రాహిత్యంబుగా

రాజమండ్రి

Rajahmundry

శ్రీకళానికేతన ముద్రాక్షరశాలయందు

మొదటికూర్పు 1000 ప్రతులు

ముద్రించి ప్రచురింపంబడియె.

దీనివెల రు 1-4-0

1908

విషయసూచిక.

1 భావాధ్యాయము—యిందు శాస్త్రోపనయనము, అభినయలక్షణము, సభాలక్షణము, పాత్రలక్షణము, నటనలక్షణము, సభానాయకలక్షణము, శిరోభేదములు, నేత్రభేదములు, గ్రీవాభేదములు, హస్తద్వాదశప్రాణములు, అసంయుతహస్తములు, సంయుతహస్తములు, ప్రస్తారహస్తములు, నష్టోద్దిష్టములు, యితరహస్తములు వాటికి స్థానవిరూపణములు మొదలుగాగల అనేకవిషయములు స్పష్టముగా వ్రాయబడియున్నవి.

2 రసప్రకరణము—యిందు నాయికానాయక లక్షణములు, వాటి భేదములు, శృంగారాదిరస భేదములు, ద్వాదశావస్థలు, సంచారీభావములు, ఆలంబనములు, తటస్థములు, వుద్దీపనములు, రసాభాసలు, భావోదయము, భావసంధి, భావశబలత మొదలగు పెక్కువిషయములు వ్రాయబడినవి.

3 రాగప్రకరణము—నాదోత్పత్తి, శృతిభేదంబులు, 72 మేళకర్తలు ప్రస్తారమేరువులు, జన్యరాగములు మొదలగు విషయంబులుగలవు

4 తాళప్రకరణము— యిందుతాళోత్పత్తియు, దశప్రాణవివరణంబును, ప్రస్తారమేరువులు, మార్గతాళములు, దేశీతాళములు నైనసముగావిశేషించి వ్రాయబడియున్నవి.

5 పాదప్రకరణము—సమపక్రపాదాదిభేదంబులు, తాండవాదిభేదంబులు, పంచప్రాణంబులు, కర్మత్రితయంబును, కళాపంచకము. న్యాసత్రయము గమనపంచకమును, మండలభేదములు మొదలగునవి వ్రాయబడినవి.

భరతసంగ్రహము.

వెల		రూ.	అ.	పై.
క్యాలికో	బైండ్	1	4	0
మార్బల్	డిటో	1	2	0
సాదా	డిటో	1	0	0

శిల్పసంగ్రహము.

ఇందుగృహములు దేవాలయములు గోపురములు మొదలైనవి కట్టకొనుటకు ఆయములు శంఖుస్థాపనములు, 128 విమానములకు వేదికలమానములు స్త్రీ, పురుష నపుంసక భేదంబులు కొలతలురూపధ్యానంబులు వృషదేవతలు మొదలగు విషయంబులెల్లను భరద్వాజ సంహితనుంచి సంగ్రహముగా తెనుగుటీకతో వ్రాయబడినది—దీని వెల రూ0-6-0ఆరుఅణాలు.

భరతసంగ్రహమును. శిల్పసంగ్రహమును. కావలయువారు
వేదులసీతారామశాస్త్రిల వారికి వ్రాసిపొందవచ్చును

రాజమండ్రి

హైరోడ్డు, నెం415రు గృహం.

శ్రీరామలు

శ్రీ శారదాంబాయైనమః

భరతసంగ్రహము.

సీ॥ శ్రీగిరిజాధీశ శ్రితహృదబ్జదినేశ
భవహరకీనాశ భయవినాశ
గోరాజఘనవాహ క్రూరాసురవదాహ
నగరాజగేహార్యార్ధదేహ
భవమదోద్ధతిభంగ భస్మవిలిప్తాంగ
శాఖాగ్రధృతకురంగ భరితగంగ,
మురవైరిశరసన్మునిజనస్తుతిపాత్ర
ఫాలాగ్నినేత్రపావనచరిత్ర

గీ॥ బాలమునిపాలలీలాంక పాలమాల
విధృతవరశూలదానవాభీలహేల,
హాలవిచిత్రితగళవ్యాళహారనిగమ
పాల త్రిభువనపూజిత పాదసాంబ॥

తా॥ శోభాయమానంబగు పార్వతీదేవికి పెనిమిటి అయినటువంటిన్ని భక్తులహృదయపద్మములకు సూర్యునివంటిన్ని జన్మరాహిత్యము జేయునట్టిన్ని యమునియొక్క భయమునునశింప జేయునట్టిన్ని వృషభవాహనము గలుగు నట్టిన్ని క్రూరశత్రుడగు దక్షప్రజాపతియజ్ఞమునుదహించునట్టిన్ని శ్రీశైలపర్వతముగృహముగాగలుగునట్టిన్ని వుమార్ధధారుడైనటువంటిన్ని మదనగర్వా

పహారుడై నటువంటిన్ని భూతిచేబూయబడు దేహముగలుగు నట్టిన్ని చేతియందు ధరించిన లేడి గలిగినటువంటిన్ని గంగనుదరించునట్టిన్ని విష్ణువు బాణముగా గలిగినటువంటిన్ని నుదుటియందు యగ్ని నేత్రముగా గలిగినటువంటిన్ని మునికుమారుడై నమార్కండేయుని రక్షించినట్టిన్ని విలాసార్థముగా ధరించిన పునుకమాలికలు గలుగునట్టిన్ని త్రిశూలము ధరించునట్టిన్ని రాక్షసులకుఅగ్నివంటిన్ని గరళముచే చిహ్నముగల కంఠము గలిగినటువంటిన్ని నాగాభరణములు గలిగినటువంటిన్ని వేదపాలనముగావించునట్టిన్ని ముల్లోకములచేత పూజింపబడునట్టిపాదములుగలిగినట్టి హేసాంబా॥

సీ॥ ప్రమధగణంబుల బ్రణుతియొనర్చియు
భారతీసతినిభావమున నెంచి
సత్కవిప్రవరుల సంస్మరించిమదీయ
గురుయుగ్మమునకుగేల్మోడ్చి
భరతశాస్త్రిజ్ఞుల భావమందుభజించి
కులదైవతంబుల గూర్మినెంచి
నిగమాగమజ్ఞుల నిపుణతనగ్గించి
తత్వదర్శనులను దాల్మినెంచి
గీ॥ కర్త భర్త ప్రహర్తవై కరముమించు
నీకునంకితమగునట్లు నిరతభక్తి
సీసశతకంబుజెప్పెద జిత్తగింపు
మకుటధృతచంద్ర సర్వోత్తమాంగసాంబా॥ 2

తా. ప్రమధగణములకు నమస్కరించి సరస్వతిని మనస్సున తలంచి కవిశ్రేష్ఠులస్మరించి గురువులకుగేల్మోడ్చి భరతశాస్త్రప్రవీణుల

భావములను నెంచి కులదైవముల ప్రేమతో నమస్కరించి నిగ
మాగమ వేత్తల గొనియాడి సాధులగొల్చి యాలోకముల
బుట్టించునట్టియు బోషించునట్టియు సంహరించునట్టియు నీకునం
కితముగా సీస శతకంబు చేయుచున్నాను చిత్తగింపవలయును
కిరీటమందు ధరించు చంద్రుడుగల శిరస్సుగలుగు హేసాంబా॥

౧. శ్రీకరంబగుచు నాస్త్రితజనాధారమై
జెన్నొందు రాజరాజేంద్రపురము
అందు వేమలనామ కాస్వయసోముండు
యజ్ఞేశ్వరాంహ్వయు డెలమి కెలయు
తత్సుంతుండు గధరనస్త్రరు సీతారామ
యాఖ్యుడంతే వాసు లలరిగొలువ
భరతశాస్త్రార్థముల్ పరిసీలనము జేసి
బాలబోధార్థమై బరగుసతుల

గీ. భావరసరాగతాళాను భరత భరత
సంగ్రహము జేసి మీకు నే సంగభక్తి
జేరి జేకోని ప్రోవంగ జెల్లునమ్మ
శైలతనయార్థబింబ శ్రీ శైలసాంబా॥ 3

తా. సకలశోభాయమానంబై సర్వజనాశ్రయముగా ప్రకాశించు రా
జమహేంద్రవరమునందు వేదులయజ్ఞేశ్వరాహ్వయుని కుమా
రుండగు సీతారామ శాస్త్రి శిష్యులు బోధించుటచేత భరత
శాస్త్రార్థంబులు బాలులకు బోధ జేయదలంచి భావరస రాగ
తాళములతో ప్రకాశించు నీభరత సంగ్రహము జేసిమీకు
సమర్పణ చేసెను దీన్ని గ్రహించిదయతో రక్షింపవలయును
అర్ధనారీశ్వర రూపుడగు శ్రీశైలనివాసునకగు హేసాంబా ॥

సీ. నృత్తంబునాట్యంబు నృత్యమనంగను
నలరుమత్తెరగుల నవనియందు
రసభావములులేక రాగతాళములతో
రంజిలనృత్తమై రమ్యమగను
నాటకంబులపూర్వ నవకథాయుతమైన
నదియునాట్యంబని రవనిబుధులు
రసభావతాళరా గసమన్వితంబైన
నృత్యంబటంచు నెన్నికవహించు
గీ. నదియు రెండు దెరంగుల నతిశయిల్లు
నగునులాస్యంబు తాండవమభినయింప
నిలిచినటియింప నటనమానిందునృత్త
లాస్యములుజూడ సర్వములగునుసాంబ

తా. నృత్తము నాట్యము నృత్యము అనుమూడువిధములై యుండును రసభావరహితమై రాగతాళయుతంబగునది నృత్తంబనంబడును నాటకంబులయందు పూర్వమందైనదిగాని నూతనమైనదిగాని కథానమ్యంబు గలిగియుండిన నాట్యంబనంబడును రసము భావము రాగము తాళము గలిగియుండి ప్రకాశించునదినృత్యంబనంబడును ఆనృత్యము మరియు రెండువిధంబులై యుండును తాండవనిసుఖతరముగా నభినయించునదిలాస్యంబని యును తాళానువర్తిగానిలిచినటు పాద విన్యాసరూపంబు గలది నటనమని యును చెప్పంబడును యిందునృత్తలాస్యంబులు సర్వముల యందు చూడనగును॥

సీ. శుభమహోత్సవముల సొబగునృత్యముజూడ
నాయురారోగ్యంబులతిశయిల్లు।

వేదమున్నాలుగు వేదంబులందుండి
నమవుగ వాద్యాభి నయనములను
గానర సాదుల గడువడిసమకూర్చి
గడుదుఃఖ తతులను గడకు దవియ
గారణంబని ధర్మగా మార్గసిద్ధికి
గడగినారదునకు గరుణదెల్ప.

గీ॥ సద్గి రారాజసభలందు నర్తనగును
సభయు షట్ఛాస్త్ర వేత్తల సహితమగుచు
హావభావజ్ఞుడును శాంతయశను విమల
గుణసమన్వితపతి గూడగూడు సాంభ॥ 5

తా. శుభమాహాత్మ్యమలందు సుందరమగు నృత్యమును జూడ ఆయురారోగ్యవృద్ధి నొందునని, బ్రహ్మదేవుడు ఋగ్వేదమునుంచి వాద్యమును యజుర్వేదమునుంచి అభినయమును సామవేదమునుంచి గానమును అథర్వణవేదమునుంచి రసమును సంగ్రహించి సకలదుఃఖములను పోగొట్టునని దయచే నారదునకు నుపదేశించెను గాన సది రాజసభలయందు నాచరణార్హంబై యుండును నా సభయును షట్ఛాస్త్రవేత్తలగు విద్వజ్జనులతో గూడుకొని హావభావముల గుర్తెరుంగు వాడును శాంతుడును యశోవంతుడును, నిర్మలమైన గుణములుగల సభానాయకునితో గూడియుండవలయును.

౬. యిట్టిసభాధ్యక్షు డింపుగా ప్రాఙ్ముఖుం
డుగసుహృజ్జనుల గూడుండనదియు
రంగమంటపమందు రమణీయతరపాత్ర
దనవెన్కనటుడు దక్షిణపుపార్శ్వ

ముస తాళధారుడు మురజాధరుడు ప్రక్క —
వాని ప్రక్కల దాన వాద్యపరులు
వెనుక నుశ్రుతిధారి వేఱుకగా నిల్చి
పాత్రానుసరణిగా పరగవలయు
గీ. పాత్రయును రూపరసగుణ ప్రాజ్ఞయగుచు
లంబకుచకుబ్జ పుష్పక్షిలవయుగాక,
హస్తరాంగాంగిలయలచే నతిశయిల్లు
పాత్రనాట్యము నిడు శుభ ఫలము సాంబా॥ ౧

తా. పైలక్షణములుగల సభానాయకుండు బంధుమిత్రసమేతుండై పూర్వముఖముగా కూర్చుండియుండ సదిరంగస్థలంబనంబడును అట్టిరంగమధ్యంబున నానాలంకారశోభితయగు పాత్రనిలువనగు ను దానివెనుక నటుడును దక్షిణపుదిక్కున తాళధరుడును వాని ప్రక్క నుమృదంగధరుడును వాని ప్రక్కలను గాన వాద్యములగు వేణు వీణ ఫిడేలు మొదలగువానిని వాయించువారును వారివెనుక శ్రుతిధారియును పాత్రననువర్తించి ప్రవర్తింపవలయును పాత్రయును రూపరసగుణవతి గావలయును కుబ్జయును పుష్పక్షియు లంబకుచయు కృశాంగియు గాకూడదు హస్తములయందును రాగములయందును తాళములయందును అంగరాగాదులయందును నేర్పరిగావలయును అట్టిపాత్రచేయు నాట్యము శుభములనుగలుగ జేయును

సీ. తారతాంబ్రములైన దగకాశ్యమునైన
తారాకృతిగముప్పాతతులగూర్చి
నీలిత్రాటను ముళ్ళనిడిచిపదముల
నూర్ధునిన్నూరుగానుంపవలయు

భరతశాస్త్రజ్ఞుడు బహురూపవంతుడు
సామర్థ్యచతురుడు సత్కులాను
మాన్యపోషకుడు మర్దలతాళ శ్రుతివీణ
వేణులు వెల్ల ప్రాణ వితతులగును
గీ. త్యాగయుధైర్యము శ్రద్ధయుదగినమతియు
సరసాంచితవాక్కులు సశ్రమమును
భ్రమరినిపుణతదృష్టి విభ్రాంతిరేఖ
లనుపదియుపాత్రలో ప్రాణులగునుసాంబా॥ 7

తా. వెండిచేతగాని రాగిచేతగాని కంచుచేతగాని నక్షత్రాకారములుగా మువ్వలను జేయించి నీలిధారమునగ్రుచ్చినడుమ ముళ్ళువేయుచునుండవలయును అట్టిజంగులుకుడిపాదంబున నూరును నెడమపాదంబున రెండునందలును యుండవలయును భరతశాస్త్రప్రవీణుడును రూపవంతుడును సామర్థ్యముగలవాడును మంచికులమునబుట్టినవాడును నగు నటుడును మద్దిల తాళము శృతి వీణయు వేణువులనునారును పాత్రికుబహిఃప్రాణంబులనంబడును త్యాగయు ధైర్యము శ్రద్ధయు బుద్ధియు మధురవాక్కులు శ్రమలేకయుండుటయు భ్రమరినిపుణత్వము మంచిదృష్టియు ఆనుపదియును అంతఃప్రాణంబు లనబడును

సీ. గానశ్రుతార్యకులచే గరపినధర్మము
లగ్గణుతించిగణనాథు గణనజేసి
గురుదైవముల గడుగుడిగొని భజియించి
భక్తిచేసభ వేడి బాపుగీత
మునకర్థమును హస్తములజూపి భావంబు
నేత్రయుగంబుచే నేరుగబంచ

తాళంబుదనపాద తలమునసంధించి
రక్తిమార్గక్రియారతినుతించి
గీ. హస్తములపైనిమతినిల్ప యగు రసంబు
బల్కుశబ్దార్థ మభినయం బనగబరగు
హార్యసాత్వికములవాచి కాంగికముల
నగునునాలుగు విధముల నదియుసాంబా॥ 8

తా. గనుక బూర్వికులచే జెప్పబడుగీతులు దెలుసుకొని గణపతిని గురువును దైవములను బ్రార్థించి సభావందనము జేసి దాను బాడుచుండు గీతార్థమును హస్తములచేతను భావంబు నేత్రములచేతను తాళము పాదములచేతను గనబరచుచు రక్తిగల మార్గముననుసరించి హస్తములపైని మనసు నిల్పునేని రసంబు బుట్టును దానుబలుకుచున్న శబ్దార్థము అభినయం బనంబడును. హార్యము వాచకము సాత్వికము అంగికములని అభినయము నాలుగువిధములుగా నుండును.

సీ. ఆంగికాభినయంబు నరయముగ్గతులంగ
మనలప్రత్యంగము పాంగములని
కటిపార్శ్వకరకక్ష గళశిరంబులుసదా
అంగికసంజ్ఞనునటిశ యెల్ల
వుదరమూఃపురపాణు లూరుజంఘులుపృష్ట
మును నెన్న ప్రత్యంగములన జెల్లు
మరిజానుకూర్పరమణిబంధములటండ్రు
పాంగములుకు చెంపలునుచుబుక
గీ. తాలుభ్రూదృష్టిహనువులుతారకలును
అధర జిహ్వా శిరోలప నాంగుళులును

నగున్ప్రత్యంగఫల శిద్ధియాంగికమున
జెప్పెదనున్నృత్యమునకగు చెల్వుసాంబా॥ 8

తా. అభినయము మూడువిధములై యుండును అందు 1 అంగాభినయనము 2 ప్రత్యంగాభి నయనము 3 వుపాంగాభి నయనము పిరుదులు ప్రక్కలు హస్తములు శిరస్సు చంకలు మెడ అంగములగును భుజములు హస్తములు వెనుకభాగము కడుపు తొడలు పిక్కలు ప్రత్యంగములు ముంజేతులు జానువులు కొందరు ప్రత్యంగములుగా జెప్పిరి ముక్కు చెక్కిళ్లు గడ్డము నేత్రములు కనుబొమ్మలు కనుపాపలు హనుప్రదేశము అధరము నాలుక శిరస్సు ముఖము అంగుళులు వుపాంగములు అంగాభినయనముచేత ప్రత్యంగాభినయనము శిద్ధించునుగాన నృత్యమునకు తగినరీతిగా యిందు చెప్పబడును॥ 8

నవవిధశిరోభేదములు

సీ. సమముగానుంచిన సమశిరంబగునది
స్థంబగర్వక్రోధసమితులందు
ఆరంభనృత్యక్రియాజపరహితవి
శ్వాసంబులకు జెల్లు సంతసముగ
నూర్ధ్వభాగము కెత్తియునుసముంబుగనుంప
నూర్ధ్వాహితంబన నుచితమగును
చంద్రధ్వజవ్యోమచరతుంగమగువస్తు
చయముజూపుటయందు చనుచునుండు

గీ. ముందుదలవంపగానధోముఖమగునది
శిగ్గునకు ఖేదమూర్ఛ దుశ్చింతలందు
మక్కువను మ్రొక్కుటందునుమంచినదుల
దనరిస్నానము సేయంగదగును సాంబ॥ 10

తా. శిరస్సు కదులకుండా సమముగనుంచిన నదిసమశిరంబగును 1 నది స్తంభించుటయందును గర్వమందును క్రోధమందును నృత్యారంభమందును జపమునందును క్రియారాహిత్యమందును చెల్లును॥ 1 పైకి నెత్తి తిరిగి సమముగానుంచిన శిరస్సు వూర్థ్వాహితశిరస్స నబడును 2 నది ఆకాశమందును పక్షులయందును జండాయందును చంద్రునియందును పొడవగు వస్తువులు జూపుటయందును చెల్లును 2 శిరస్సును క్రిందకువంచిన నది అధోముఖ శిరస్సగును 3 నదిశిగ్గునందును దుఃఖమందును దురాలోచన చేయుటయందును మూర్ఛయందును ప్రేమతో నమస్కరించుటయందును మహానదులస్నానము చేయుటయందును చెల్లును॥ 3॥ 10

సీ. దలనుజక్రమువలె దగద్రిప్పిసిలిపిన
నాలోళితశిరంబటంచ్రు బుధులు
గాఢనిద్రమదంబు గనుబిశాచవికల్ప
ములదలదిరుగనుమూర్ఛకగును।
వామదక్షిణములవడిదలగదిలింప
ధుతశిరంబంచునం దురువిబుధులు
వలివస్తువులయందు వలదు లేదనుటందు
నొడలువీక్షించెదునోప్పెసంబు।
గీ. జందుగోపమునందునాశ్చర్యమందు
సమతమందపుద్రావునాసవమునందు

భయభరమునందుబహుఖేదబాటలనుండు
దనకుహితవుగ లేదనదగునుసాంబా॥

తా. దలను జక్రాకారముగా ద్రిప్పి సమముగానుంచిన నదిఆలోళిత శిరంబగును॥ 4॥ నదిగాఢమగు నిద్రయందును మందమందును దెయ్యముబట్టుటందును దలదిరుగుటందును మూర్ఛనొందుటంయదును వికల్పమునందును చెల్లును ॥4॥ శిరస్సును నెడమకుడిప్రక్కలకు క్రమముగద్రిప్పిన నది ధుతశిరస్సనబడును 5 నదిచల్లనిపదార్థములందును వలదనుటయందును లేదనుటయందును దనఅవయవములదాను జూచుకొనుటయందును ప్రబలమైన కోపమునందును హాశ్చర్యమందును యుద్ధమునందును అపుష్రదాపుమద్యమునందును అధికమగుభయమునందును దుఃఖించుటయందును దనకు యిష్టము లేకపోవుటయందును చెల్లును॥ 5॥ 11

సీ. క్రిందికిమీదికి బొందుగాగదలింప
కంపితశిరమనగడగునదియు
బెదిరించుటందును బెడిదంబునందును
ప్రబలుగోపమునందు బశ్నమందు
కూర్చుండుమనుటందుకొమరొప్పుశిరమును
ప్రక్కకుద్రిప్పపరాఙ్ముఖంబు
కోపలజ్జాతురాణాక్రోమ్ముదుల్లనుటందు
సఖులనాదరణంబునందు చెల్లు
గీ. నుత్క్షిప్తమగునుపార్శ్వార్థ్వములచలనము.
పొమ్ముచేకొమ్ముసమ్మతింబ్రోతుసనగ
ఖచరవ్యోమచరంబుల గనగబ్రియుల
జూడగనుగొనుటందును జనునుసాంబా 12

తా. శిరస్సును గ్రమముగా క్రిందికి మీఁదికి ద్రిప్పిన నది కంపితశిరంబ
నంబడును 6 నది బెదరించుటందును బెడిదంబునందును అధిక
కోపమునందును బ్రశ్న సేయుటయందును వచ్చికూర్చుండుమనుట
యందును చెల్లును॥6 శిరస్సును బ్రక్కకు ద్రిప్పిననది పరాఙ్ముఖ
శిరస్సనబడును 7 నదికోపమునందును సిగ్గునందును అంబులపొ
దియందును కేశబంధమునందును ఆలాగుననే యనుటయందును
చెల్లును 7 శిరస్సును బ్రక్కగా పైకెనెత్తిన నది వుత్క్షిప్తశిరస్స
నబడును 8 నది పొమ్మనుటయందును పుచ్చుకొనుమనుటయం
దును దయతో రక్షింతుననుటయందును నక్షత్రగ్రహవిమా నా
దులగనుగొనుటందును బ్రియులజాడలను నెదకి చూచుటయం
దును చెల్లును॥ 8 12

సీ. పరగచామరమట్లుపార్శ్వోర్ధ్వముల ద్రిప్ప
బరివాహితంబన బరిఘవిల్లు
వలచుటగామోదవాగ్వైఖరుల్గనుటందు
విరహవిచారోర్ధ్వవితతిగనుట
కగునష్టవిదములకనుదృష్టిబరగును
ననిమిషత్వంబుగా నరయసమము
ఆదియునాట్యాది యందాశ్చర్యమందును
దేవతులాదినిర్దేశ్యమందు
గీ. ఉత్తరచింతావినిశ్చయగతులకగును
త్వరనుకనుబొమ్మలను జక్రతతిగద్రిప్పి
నాలోకితంబు వ్యక్తమానట్లుజూడ
జక్రభ్రమణేచ్ఛలనుగనజనునుసాంబా.

తా. చామరమువలె పార్శ్వోర్ధ్వభాగములయందు ద్రిప్పిన శిరస్సు

పరివాహిత శిరస్సనబడును ॥9॥ నదివలచుటయందును యిష్ట మునందును సంతోషమందును వాక్చాతుర్యమందును *విరహ మందునువిచారమందునుపైభాగమును జూచుటందును చెల్లును

అష్టవిధదృష్టిభేదములు

యెనిమిది విధములుగా నేత్రముల యొక్క దృష్టిభేదములు గలవు అందు దేవతా స్త్రీలవలె రెప్పపాటులేక కన్నులుగదుపక చూచిన నది సమదృష్టియగును నదినాట్యాదియందును ఆశ్చర్యమం దును దేవతాస్త్రీలయందును గ్రాసు యొక్క ముల్లును జూచుటందును మఱివకఆలోచనము జేయుటయందును నిశ్చయపరచుటందును చెల్లు ను॥1॥ కనుబొమ్మలను త్వరగాజక్రమువలె ద్రిప్పి వ్యక్తముగాజూచిన నది ఆలోకితదృష్టియగును ॥2॥ ఆది చక్రమునందును భ్రమణమం దును యిశ్చయందును చెల్లును॥2॥ 13

సీ. కడకంటివరకునుగలయంగజూచిన

నాచిలీక్షణమండ్రుసరసమతులు

ఆసుగగురియందుసభిలాషమందును

సంసుగసూచినార్థాదులందు

దలువనాట్యమునందు దువ్వామీసమునందు

దలచుటయందునుదగునటండ్రు

నుభయపార్శ్వంబుల నోరకన్నులజూడ

ప్రాలోకితంబునప్రాభవిల్లు

పార్శ్వములవస్తువుల దానుపారజూడ

సంన్న జేయంగగదలగ సొరుగపగ

బుద్ధిజాడ్యాదులకునది బాల్యమీఱు
నరగజూడనిమీలిత మగునుసాంబా 4

తా. కడకంటివరకును దృష్టివ్యాపించునట్లుచూచినది సాచిదృష్టి యనంబడును ॥3॥ నదిబాణమును గురిసేయుటయందును కోరిక యందును కొంగుబట్టుటయందునువ్యభిచారినాట్యమందునువిలాసము దువ్వుటందును చెల్లును ॥3॥ రెండుపక్కలయందును నోరగండ్లగాజూచినది ప్రాలోకితదృష్టియగును ॥4॥ నదిప్రక్కనుండు వస్తువులనుజూచుటందును సంజ్ఞచేయుటయందును గదులుటయందును సౌందర్యమును జూచుటందునునుతిమాలుటందును చెల్లును ॥4॥ సగముకన్నులు మూయుటనిమీలితదృష్టియగును 5॥

సీ. మాన్యులౌపురుషులందు మదమెక్కువగుటందు
మరచుటందును దైవమునమందు
మ్రొక్కుటందునుసూక్ష్మ మొనరజూచుటయందు
జెల్లుపైకినిదృష్టి జెలువమొప్ప
జేశి క్రిందుగద్రిప్ప జెల్లునుల్లోకితం
బదిబూర్వభవతోరణాములందు
ధ్వజమున్నందౌనత్యమగువస్తువులయందు
దేవమంటపమందు దేజరిల్లు

గీ. అగునుననువృత్తదృష్టినీాదరయునెడల
కోపప్రీత్యాదులనుజూడకొమరుమీఱు
నావలోకితమగు క్రిందునరయునేని
ఛాయగనుగొనజమునంగ జనునుసాంబా ॥15॥

తా. పైనజెప్పిన నిమీలనదృష్టిమునుసేవ మందును మదమెక్కువగుటయందును మరచుటయందును దైవప్రార్థనము జేయుట

యందునున మస్కారమును జేయుటయందును కొద్దిచూపుచూచుటయందును చెల్లును॥ 5 ॥ దృష్టిని పైకిద్రిప్పి క్రిందుగాజూచిన నది నుల్లోకితదృష్టియగును॥6॥ నదిపూర్వజన్మమునందును ధ్వజమునందును గోపురమందును పొడవగువస్తువులయందును దేవతామంటపమందును చెల్లును॥6॥ క్రిందికిమీదికి ద్రిప్పినదృష్టి అను వృత్తదృష్టియగును ॥ 7 ॥ నది కోపముతోగాని ప్రీతితోగాని చూచుటయందును చెల్లును ॥7॥ క్రిందిగాజూచిన నది యవలోకితదృష్టియగును ॥8॥ నది సిగ్గుజెందుటయందును చదువుటయందును చెల్లును ॥8॥

చతుర్విధగ్రీవాభేధములు

సీ. అడ్డంబుగాద్రిప్ప నగుసుందరగ్రీవ
మది స్నేహమోదయత్నాదులందు
దలచుటకునుమంచిదనుటకు దగియుండు
నిరుగడలురగంబు కరణిగళము
క్రమముగాద్రిప్పతిరశ్చీనమగునది
ఖడ్గభ్రమణనాగగతికి చెల్లు
నర్ధచంద్రాకారమలరప్రక్కలద్రిప్ప
పరివర్తగ్రీవమైపరగునదియు
నందముగనాడుటందును నరులబోడ్ల
చెక్కులనుచుంబనముచేయ చెల్లుచుండు
కంపితముపావురము గతిగళముద్రిప్ప
నగునుడోలార్థనాట్యంబులందు సాంబా॥ 16

తా. అడ్డముగాఁ ద్రిప్పినకంఠము సుందరగ్రీవ మనంబడును ॥ 1 ॥ నది స్నేహమందును యత్నమందును సంతోషమునందును వెనుకటివృత్తాంతంబునుదలచుకొనుటయందునుమంచిదనుటయందును చెల్లును ॥ 1 ॥ పామునడుచునట్లు రెండుప్రక్కలకు దిప్పినకంఠముతిరశ్చీనగ్రీవంబగును ॥2॥ నదికత్తి నిద్రిప్పుటందును పామునడకయందును చెల్లును ॥2॥ అర్ధచంద్రాకారముగా నిరుప్రక్కలకు ద్రిప్పినకంఠము పరివర్తగ్రీవమగును ॥3॥ నదిఅందముగా నాట్యమాడుటయందును స్త్రీల చెక్కిళ్ళు ముద్దుబెట్టుకొనుటయందును చెల్లును ॥3॥ పావురపుకంఠమువలె వెనుకకు ముందుకు గ్రమముగా ద్రిప్పుమెడకంపితగ్రీవమగును ॥ 4 ॥ నది నుయ్యాలయూగుటయందును నాట్యమందును చెల్లును ॥ 4.॥

ద్వాదశప్రాణములు

సీ. సకలహస్తములకు సమ్మదంబగుచును
పదిరెండుప్రాణముల్బరగుచుండు
హస్తాంగుళులుజాపనది ప్రసారణముకుం
చితముచై ముడువ రేచితముగదుల
సరమోక్షపుంకితం బవేష్టితముక్రిందు
వెన్కప్రేరితమునుద్వేష్టితంబు
పైకివ్యావృత్తియుబార్శ్వముల్పరివృత్తి
నెంచిజూచియుజేతులోగిగపల్ప
గీ. సమధికవిహీనమగువ్యూహ సంజ్ఞకంబు
వస్థురూపఘనస్థానవరపతాక

చిల్కు యోజనచేష్టలు చిహ్నమగును
వ్యంగ్యశబ్దార్థముగ టీక వెలయు సాంబ 17

తా. సకలహస్తములకు పండ్రెండు ప్రాణములుగలవు అందు, హస్తముల యందలి వ్రేళ్ళను జాచిన నది ప్రసారణ ప్రాణమగును వ్రేళ్ళు ముడిచిన కుంచిత ప్రాణమగును గదలించిన రేచిత ప్రాణమగును సగము ముడిచిన పుంఖిత ప్రాణమగును క్రిందుగా జేసిన అపవేష్టిత ప్రాణమగును వెనుకకువంచిన ప్రేరిత ప్రాణమగును పైకి నెత్తిన ఉద్వేష్టిత ప్రాణమగును ప్రక్కలయందు పైకి నెత్తిన వ్యావృత్తి ప్రాణమగును చేతులుజాచినను వంచినను గదలించినను పరివృత్తి ప్రాణమగును ప్రత్యక్షకారణము లేని మనోవ్యాపార సంకేత ప్రాణమగును వస్తువయొక్క రూపము స్థానము నిశ్చయము జండాభాణ్డప్రయోజనము చేష్టలు చిహ్న ప్రాణమగును స్పష్టమగు శబ్దము నొక్క అర్థనిశ్చయము టీకా ప్రాణమగును 12

సుప్రసిద్ధములగు త్రింశదసంయుతహస్తములు

సీ. అంగుష్ఠమునువంచి నరచెయ్యిజాచిన
పదియుబతాకంబునసగ నొప్పు
వనమునన్గును పేధవస్తుచయంబందు
వాయువందును ప్రతివర్షమందు
గమనమందుసమంబుగానుంటుటందును
బాడయుండయందు గాంభీర్యుటందు
సుకృతిక్రమమునందు సురసమోహమునందు
సంబోధనమునందు సంద్రమందు

గీ. ఆత్మవిని యోగమందునునశ్వమందు
నతిశయాశిషమందునునలలయందు
అంబుదమునందునచటను ననుటయందు
గమనశయనాదులందది గడగుసాంబా॥ 18

తా. అంగుష్టమునువంచి దక్కిన వ్రేళ్ళను సమముగాజాచిననదిబతాక



హస్తమగును 1 నదివనమునందునువస్తువుల నిషేధించుట యందును గాలియందును సంవత్సరము నందును, నడుచుటయందును సమముగా నున్నదనుట యందును విస్తారమగు యండయందును కాగలదనుట యందును మంచివరునయందును దేవతాసమూహమందును సంబోధనము నందునుసముద్రమునందును తనగార్యమునందును గుర్రమునందును ఆశీర్వదించుటయందును తరంగములయందును మేఘము యందును అక్కడనే యనుటయందును ప్రక్కవేయుటయందును వెళ్ళుమనుటందును చెల్లును॥

సీ. కడునడినలబతాకమునంద నామిక
　　ముడువగద్రుపతాకమునగునదియు
మకుటంబునందునసురనాథునకుశ్రీల
　　మకరికాపత్రాగ్ని మంటయందు
పరివర్తనమునందు పటిబత్తులనుటందు
　　బాణకపోలసంభావనందు
కులిశంబునందును కుటజార్థమందును
　　గేదంగిసుమమందు గేలియందు

గీ. నందుజిటికిన వ్రేలొంపనరబతాక
మదిజగురుబల్కగోపురమనుటయందు

క్షురక్రకచశ్వంగ కేతనశోభలందు
గట్టినందిద్దరనుటందు గడగుసాంబా॥ 19

తా. వెనుకజెప్పిన పతాకహస్తమునందు అనామిక వ్రేలును వాంచిన నది త్రిపతాక హస్తమగును ॥ 2 ॥ నది కిరీటమునందును



దేవేంద్రునియందును స్త్రీల మకరికాపత్రములయందును అగ్నిమంటల యందును పరివర్తనము చేయుటయందును దంపతులయందును బాణమునందును చెక్కిళ్ళ యందును కులిశాయుధమునందును వృక్షమునందును మొగలి పుష్పమునందును ఆక్షేపించుట యందును చెల్లును॥ 2



త్రిపతాక హస్తమునందు జిటికెన వ్రేలును వంచిన నది అర్థపతాకహస్తమగును॥ 3 ॥ నది లేతచిగుళ్ళయందును పలకయందును గోపురము నందును జండా యందును పర్వత శిఖరమునందును మంగలికత్తియందును రంపమునందును గట్టునందును యిద్దరనుటందును చెల్లును॥3॥

సీ. అరపతాకంబున నంగుళు లెడజేయ
గర్తరీముఖమనంగనుగడంగు
నదిదంటబాయుట వ్యత్యస్తమైనస్థా
నమునందు దొంగతనంబునందు
కిందనుబడుటందు క్రీగంటిచూపందు
డిందుమించందు ఖండించుటందు
పడకబాయుటయందు పవరంపుమృతియందు
పరగుశాఖాలతా పటలమందు
గీ. నందనామికనంగుష్ఠమందుజేర్చి

నాస్థమదితీగతిలకంబు హారియు కేకి
నెసలుగన్నీరుగురులందు నొప్పుసాంబ ॥20॥

తా. పైనిజెప్పిన అర్థపతాక హస్తంబునందు తర్జనీమధ్యమములు
యెడముగా జేసి జూపిన కర్తరీముఖ హస్తమగును ॥ 4 ॥



నదిదంట బాయుటయందును వ్యత్యస్తమగుస్థానమందును
దొంగతనమునందును క్రిందను బడుటయందును కీగంటి
ప్రసారమునందును మెరుపునందును ఖండించుటయందును
పడక బాయుటయందునుయుద్ధమున మృతినొందుటయందు
ను చెల్లును॥ 4 ॥ పైకర్తరీముఖహస్తంబున అనామిక వ్రేలును అం



గుష్టముతో జేర్చి అన్యముగ వ్రేళ్ళుజాచిన మయూరహ
స్తంబగును॥ 5 ॥ నది తీగయందును తిలకమును దిద్దుకొ
నుటయందును కోతియందును నెమలియందును కను
బొమ్మలయందును కన్నీళ్ళు తుడుచుటయందును ముంగు
రులదీర్చుటయందును చెల్లును 5

సీ. మునుబతాకాంగుష్ఠమును నెడజేసిన
నదియుయర్ధచంద్రాఖ్యహస్తమగును
నదియర్ధశశియందునభిషేచనమునందు
నవయవముల బేమ నంటుటందు
భల్లాయుధమునందు బ్రాకృతిపురుషుల
బ్రణుతియందును దైవప్రార్థనందు
దనుదాను దెలుపను ధ్యానంబు సేయను
దినుగిన్నె మెడబట్టి దిప్పుటందు

గీ. తర్జనబతాకమునవంక దగును రాళ్ళ
హస్తమదిమంచి యమృతాదులనుభవింప

ఖండతరమారుతమునందు జనునుయంద
నామికనువంప శుకవదనంబుసాంబా 21

తా. ముందు జెప్పిన బతాకహస్తమున బొటనవ్రేలు జాచినసది అర్ధచం



ద్రహస్తమగును ॥6॥ నది యర్ధచంద్రునియందును అభిషే
కము చేయుటయందును ప్రసూతి శకినమును నెమర్చు
టందును భల్లాయుధమునందును సామాన్యుల నమస్కా
రమందును ప్రార్థన జేయుటయందును తినుదాను చేలు



ప్రకొనుటయందును ధ్యానము చేయుటయందును అన్న
ముదిను గిన్నెయందును వెడబెట్టి గిట్టుట యందును
చెల్లును ॥6॥ పైబతాకహస్తమున తర్జనివ్రేలువంచిన యెడల
అరాళహస్తమగును ॥7॥ నదినుంచియమృత పదార్థములు



భుజించుటయందును ప్రళయవాయువునందును చెల్లును॥7॥
పైఅరాళహస్తంబున అనామిక వ్రేలువంచిన శుకతుండ
హస్తమగును 8

సీ. శాంతప్రయోగోగ్ర భావంబులందును
బరమరాహస్యముల్బల్కుటందు
కుంతాకృతినిజూప కొమరొప్పచుండును
ముష్టిహస్తము వ్రేళ్ళు మునువిజూప
స్థిరమనుటందును సిగబట్టుటందును
వస్తువిభాగ వివాదమందు
ముష్టిహస్తాంగుష్ట మునునూర్ధ్వమున నెత్త
శిఖరహస్తంబన చెల్లుదాని
గీ. మదనకార్ముకశక్తితో మరములందు

పతిక్రుశమందుమూలనుటయందు

గీ. భేరివాయించుటకుబుద్ధి భేదమందు
జడనుబాలించుటందును జక్రమందు
వ్యజనమందుదినాంతర వేళయందు
చత్రదేహశలాకనజ్జనుసాంబా 24

తా. పైకటకాముఖహస్తంబున తర్జనవ్రేలు నెత్తి జూపినసది సూచి ముఖహస్తముగును ॥13॥ నదిసూర్యునియందును భావించుటయందును నకటి నూరుయని లెక్కబెట్టుట యందును పట్టణమునందును సేతులనగుననుటయందును యువను యువతెయేదియుందు అదివాడు ఆమెయను సర్థములయందునునాశ్చర్యమందును మిక్కిలిజిక్కుటయందును మూలయనుటయందును భేరిని వాయించుటయందును భేదించుటయందును జడనుభావించుటయందును జక్రమునందును విసినికర్రయందును సంధ్యాకాలమునందును గొడుగునందును దేహమునందును నూగారుయందును శలాకయందు చెల్లును॥ 13



సీ. పైసూచికరములోపలను నంగుష్టము
జూపగ నది కళాచంద్రుడగును
పుంఖితాంగుళుల నింపుగగూర్చిజూపిన
పద్మకోశంబన్నరగుచుండు
దక్షాండములయందు దరుణిపాలిళ్ళందు
పాముపుట్టందునుత్పలములందు
మంకెనబువ్వందు మారెడుబండందు
కువలయంబందుబూగుత్తియందు
గీ. నాభ్రఫలమందు లిదులవాసనుటయందు

నల్పహార కపిద్ధఫలంబులందు
వర్తులమునందు చండులనై ఖరందు
ఘంటరూపంబుజూపంగగడుగుసాంబా ॥25॥

తా. పైసూచిముఖహస్తంబునందు అంగుష్టమును జాపినసది చంద్రకళాహస్తంబగును ॥14॥ నది కళామాత్ర చంద్రునియందు చెల్లును 14 అభయహస్తంబును వ్రేళ్లత్రాణంబుతో గూర్చిజూపిన నది పద్మకోశ హస్తంబగును 15 నది క్రీడిమొదలగువాటి గుత్తులందును స్త్రీలస్తనములయందు



ను పాను ప్ [illegible]



[illegible]

గుండ్రముగు వస్తువులయందును బంతి [illegible] ఘంటయందును చెల్లును ॥ 25 ॥

సీ. అలపతాకంబున నరచెయ్యి కొంచము
వొంపనోరగశిరంబొప్పుచుండు
మంచిగంధమునందు మంత్రోదకమునందు
మదగజశిరము నెపుడ్చుటందు
మహానియ్యఘశిశిర మందుమందంబందు
దేవదర్పణమందు దేజరిల్లు
నందునాద్యంతంబులగునంగుళులుజాప
నదిమృగశిరమన నలరుచుండు

గీ. కామినులచెక్కులకు కుచకలశములకు
ఘనదలంకారమిలుపడికట్టులందు

సకలమగువస్తువులుజేర్పసంచరింప
వెరపునందు వివాదందువెలయుసాంబా

తా. పైనిచెప్పిన బతాకహస్తంబున నరచెయ్యికొంచము పల్లముగా



వంచిజూపినసది సర్పశీరుష హస్తంబగును 16 సదిమంచి గంధమునందును మంత్రోదకమునందును మదపుటేను గుశిరస్సునెమర్పుటందును మందమందును పాముపడగ యందును దేవతులకు దర్పణముచేయుట యందును చెల్లును 16 పైసర్పశీర్షహస్తంబుననంగుష్ట కనిష్టికములుజాపిన



నది మృగశీర్ష హస్తంబగును 17 నదిస్త్రీలకుచములయం దును చెక్కిళ్ళయందును నలంకరించుట యందునుగృహ మునందును పడికట్టునందును సకలవస్తువులనుచేర్చుట యందును సంచరించుట యందును వెరపునందును వివాదమందును చెల్లును. 17

సీ. మధ్యమాంగుష్టముల్మరిననామిక జేర్ప
శింహ్వాముఖంబనన్నిధి చెందు
కుంజరమందునుకుందేలునందును
కమలమాలయుదర్భగదుపుటందు
నైద్యలౌపధపక్వవైఖరుల్గనశింహ్వా
ముఖమునకును హోమమునకిఁ జెల్లు
పద్మకోశంబులోపల ననామికవంప
లాఙ్గులహస్తమాలంలితముగ

గీ. బాలికాస్థనములసౌరుబయలుపరుప
చాతకరథాంగకముపోతచయముజూప

పోకనింబఫలంబులపొందుబరుప
ముష్టిఘంటాకృతులబోల్ప మొనయుసాంబ॥ 26

తా. అంగుష్ఠననామిక వ్రేళ్ళను మధ్యమముతో జేర్చి దక్కిన వ్రేళ్ళ



నుజాపిననది శిహ్వాముఖ హస్తంబగును 18 నది యేనుగ
యందును కుందేలునందును కమలమాలయందును
దర్భకుగడుపుటందును వైద్యులుఔషధపాకమును గని
పెట్టుటయందును శింహ్వాముఖమునందును హోమము
నందును చెల్లును 18 పద్మకోశహస్తమునం దనామికను
వంచిన నది లాంగూలహస్తమగును 19 నది బాలికాస్తన



ములయందును చాతకములు హంసలుగువ్వలు వీటియా
కారమును జూపుటందును పోకఫలమునందును నిమ్మఫ
లమునందును ముష్టియందునుఘంటయందును చెల్లును19

సీ. అంగుళులను విరళాప్తిగా ద్రిప్పిన
సోలపద్మంబనసొంపుమీరు
చారుతరంబందుచందురుసందును
యావర్తనమునందు నద్దమందు
కోలాహలంబందు కోపంబునందును
కొనియాడుటందును కొప్పునందు
వికచనవీనారవిదంబులందును
బహుతుకల్గబ్బిగుబ్బలులయందు

తే. ఛాత్రమందునుబండిబండునందు
బాయుటందును కలరవబంక్తులందు
గోష్పదసమందు మేడందుగుంటయందు
గ్రామమందునుగ్రహమందుగ్రాలుసాంబ॥ 27

తా. వ్రేళ్ళువిరళములుగా జేసినరచెయ్యి పల్లముగునట్లు ద్రిప్పిజూపిన



నది సోలపద్మహస్తముగును 21 ఆదిచక్కదనమందును చంద్రుని యందును సుడియందును అద్దమునందును కలకలత్వనియందును కోపమునందును కొప్పునందును కొనియాడుట యందును వికసించు కమలమందును స్త్రీలకుచములయందును బాత్రయందును బండినఫలమందును బాయుటయందును జక్కవ బక్షులయందును గొప్పదనమందు నుమేడయందును కొలనుయందును గ్రామమందును గ్రహము నందును చెల్లును 27

సీ. దగదర్జనాది గాదసరుమూడంగుళి
ములగల్పినామికామూలమందు
సంగుష్టమునువంచి సలకనిష్టికజూప
చతురహస్తంబనన్ననుసదియు
స్వర్ణంబు నందురసాస్వాదనమునందు
సరసంబునందునాసపమునందు
తైలాదులందునుతడియందుత్రాంబ్రాది
లోహాలోచనయుగ్మలోలతలకు

గీ. దసరుమృగనాభిఛాయభేదంబునందు
మందగమనంబు నందుబ్రమాదమందు
కొంచమనుటందు తునకలకొమరునందు
దుఃఖమునకొప్పుదురితవిదూరసాంబా

తా. తర్జనవ్రేలు మొదలు మూడువ్రేళ్ళుజాచి అనామికవ్రేలు మొద



ట బొటనవ్రేలువంచి చిటికినవ్రేలుజాచినది చతుర
హస్తంబగును 21 నదిబంగారమునందును రసమున ద్రా
వుటందును సరసమునందును మధ్యమునందును తైలా
దులందును తడియందును తాంబ్రాదిలోహములయందు
ను నేత్రములయందను జూపుటయందును కస్థూరియందునువర్ణ
భేదమునందును మెల్లగానడుచుటందును బ్రమాదమునందును
కొంచ మనుటందును తునకలయందును దుఃఖమునందును
చెల్లును 21

సీ. అంగుష్టమునుమధ్యమాంగుళంబున జేర్చి
మిణిచితర్జనినన్యములనుజాప
భ్రమరహస్తంబది భ్రమరయోగంబందు
హారిబికబెగ్గురులందు చెందు
నడివ్రేలుమొదలుగా నగువ్రేళ్ళువెలిజాచి
అంగుష్టతర్జనులరయగూర్ప
హంసాస్యమది సోహమనెడిభావంబందు
బొట్టుగట్టను నీటిబొట్టునందు

గీ. వత్తినెగమీటుటందును వరయుటందు
పులకలందునుముత్తెంపుపూసలందు
బలుకుటందునుదృఢమందు బటమునందు
చిత్తరులయందుసుమమందు చెల్లుసాంబా॥ 29

తా. మధ్యమవ్రేలు అంగుష్టమున జేర్చి తర్జనవ్రేలువంచి దక్షిణ



వ్రేళ్ళుజూచిన నది భ్రమరహస్తంబగును 22 నదితుమ్మెద యందును భృంగరుపక్షులయందును యోగధ్యానమందును కోవిలయందును జెల్లును 22 నడిమి వ్రేలు మొదలుకొని మూడు వ్రేళ్ళు నెడముగా జాచి తర్జనివ్రేలునంగుష్టమున జేర్చిననది హంసాస్యహస్తంబగును 23 నది సోహంబను



అభిప్రాయమందును పుష్పముడివేయుటయందును నీటిబొట్టునందును పత్తినెగమీటుటయందును వరపుటయందును గగురుపాటునందును ముత్తెపు పూసలయందునుమాటలాడుటయందును ధైర్యమందును బటముగ్రాయుటందునుచిత్రలేఖనమునందును మల్లెపువ్వులదండయందును జెల్లును. 23

సీ. నురగసిరంబందు నొగికనిష్టకజాప
హంసపక్షాఖ్యను నతిశయిల్లు
గట్టుగట్టనుగోటగాబోవుననుటందు
గుడినందునారని గూర్చుటందు
లలిపద్మకోశాంగుళములు వేమరుజాప
సందంశహస్తమౌసమ్మతముగ
బలినిచ్చుటందును బహుగాయమందును
బురుగునందునుభీతి బుట్టుటందు

గీ. హారహారాద్యర్చనమునందునైదునందు
తగునుదారతయందునుదగునటంచు
మునిచివ్రేళ్ళనుజూపగముకుళమదియు
దానజపభోజనములందు దగునుసాంబా॥

తా. సర్పశీర్ష హస్తంబునందు జిటికినవ్రేలునుజాచిన నది హంసపక్ష





హస్తంబగును 24 నది గట్టువేయుటయందును గోరుచేన
గుననుటయందును గురిశేయుటయందును అరుణుని చెప్పు
టయందును చెల్లును 24 పద్మకోశహస్తము వ్రేళ్ళనుతిరి
గి తిరిగిజూపిన నది సందంశ హస్తమగును 25 నది బలిని
వేయుటయందును బడినగాయము నందును క్రిమి
యందును భయము గలుగుటయందును శివకేశవుల
బూజించుటయందును అయినులని చెప్పుట యందును
దగిన అతిశయమందును చెల్లును 25 వ్రేళ్ళను ముడుచి
జూపిన నది ముకుళహస్తంబగును 26 నది దానమందును
జపమునందును భోజనమునందును చెల్లును 29

సీ. ముకుళహస్తంబున మునువతర్జనవ్రేలు
తాంబ్రచూడంబనదనరునదియు
కొంగనంటెయుదూడ కోడికాకమ్రువాలు
మఃల్లోకములు శూలములకుదగును
నాద్యంతములయందు సమరువ్రేళ్ళనువంచి
సేషాంగుళుల నెడ జేసిచూప
నదిద్రిశూలాఖ్యహస్తంబననలగును
బిల్వత్రిసంఖ్యకు బేర్మినొప్పు
గీ. పద్మకోశాంగుళులవంప బరుగుపూర్ణ
నాభమదిమృగకమఠవాసరములందు
నర్థసూచికపిద్ధమధ్యమముజూప
శాబకాంకురక్రిములందు జనునుసాంబా॥ 32

తా. పైముకుళ హస్తమునందు తర్జనివ్రేలును సగమువంచిన నది తాంబ్రచూడహస్తంబగును 27



నదిక్రౌంచయందును పంకేరుహయందును దూడయందును కోడి యందును కాకియందును వ్రాలుటయందును మూడులోక ములయందును శూలమునందును చెల్లును 27 సంగుష్ట



కనిష్టములు వంచివేసించిన వ్రేళ్ళు నిడముగా నుంచి చూపినది త్రిశూల హస్తమగును 28 [illegible] శములయందును మూషకమునందును సంఖ్యయందును చెల్లును



28 పైపద్మకోశహస్తము వ్రేళ్ళుముడిచి జూపిన నదిపూ ర్ణనాథహస్తమగును 29 నది తాబేలునందును కోతి యందును మృగముఖము నందును చెల్లును 29 పైకపి



థహస్తమున మధ్యమవ్రేలు జాపిననది అర్ధసూచిహస్త మగును 30 నది మొలకలయందును క్రిములయందును చెల్లును 30

సుప్రసిద్ధమగు యిరువదినాలుగు సంయుత హస్తంబులు

సీ. నీయసంయుతములు నినుమడిగాగూర్ప
సంయుతంబులు వనసమ్మదమగు
అందుముఖ్యంబులై యలరు నిర్వదినాల్గుగు

నాట్యానుగుణములై నమరుచుండు
లాలిత్యపదముల లక్ష్యలక్షణముల
శాస్త్రానుసరణిగా నస్సరింతు
నలపతాకములు రెండిర చేతిలో జేర్ప
నంజలిహస్తమౌనండ్రు బుధులు

గీ. దైవగురువిప్రవరులకు దలక్రిమ్మొక్క
నిటలముఖహృదయములందు నిడగవలయు
యుక్తిరాహిత్యముగవిన మోక్షధ్యాన
శివునిరూపు నిరూపింప చెల్లుసాంబ॥ 33

తా. పైయసంయుత హస్తములను రెండు చేతులతోడను మార్చిచూపు
చున్న యెడలను ననేకములగు సంయుతహస్తంబులు బుట్టుచుం
డును అందు నాట్యమునకు దగురీతిగా యిరువదినాలుగు ముఖ్యము
లైనవి మృదువగు పదములతో లక్ష్యలక్షణములు శాస్త్రవిధి
గాయిందు వ్రాయబడుచున్నవి. రెండుపతాకహస్తములు నరచే
తిలో జేర్చిజూపినదిఅంజలి హస్తమనంబడును 1 నదిదేవతులకు
నమస్కరించునపుడు సిరస్సునందును గురువులకు నమస్కరించు
నపుడు ముఖమునందును బ్రాహ్మణులకు నమస్కరించునపుడు
హృదయమునందును జేర్పవలయును మరియును యేమిసేయు
చున్నట్టియందును వినయమునందును ధ్యానము చేయుటయందు
ను యీశ్వరునిరూపము నిరూపించుటయందును చెల్లును। 33

సీ. అంజలిహస్తంబునందాది తుదపార్శ్వ
కరకలసకపోత కరమనబడు
నరటిపుష్పమునందు నంగీకరణమందు
నమృతవస్తుగ్రహణంబునందు

సంపుటశితపూగసంప్రమాణమునందు
వినయమాదీఫల వితతులందు
అన్యోన్యమంగుళు లంతరాళములుగా
జేర్పకర్కటమన జెల్లుచుండు

గీ. దుఃఖవచనంబులందునుతుంగమందు
కటకమందునుగొమ్మనుగదుపుటందు
మూగుమూకందు పెనుదరమూపుటందు
తానుదేహ్రశమము బాపదగునుసాంగా॥ 34

తా. పైఅంజలిహస్తముయొక్క చివర మొదటిభాగములు సమముగా జేర్చిన యడనది కపోతహస్తమగును 2 అది అరటిపువ్వునందును అంగీకారమందును అమృతయుక్తమగు వస్తువులుగ్రహించుటందును భరణియందును తెల్లపోకలయందును సప్రమాణము నందును వినయమందును మాదీపలమునందును చెల్లును 2 పరస్పరము వ్రేళ్ళను నొండొంటితో నంతరాళములుగా జేశిచూపిన నది కటకహస్తంబగును 3 నది దుఃఖవాక్యముల యందును నాపలించుటయందును పద్రకాయయందును కొమ్మనుగదుపుట యందునుశరీరాయాసమును దీర్చుకొనుటయందును చెల్లును 34

సీ. మరిబతాకయుగంబు మణికట్టులతో జేర్ప
స్వస్తికహస్తమా సంమ్మతముగ
వరుణాశ్వమందువివాదందుభయమున
వాపోవుటందు స్థవంబునందు
నూరుదేశంబున నుంపబతాకము
ల్నదియుడోలానామ హస్తమగును

నధిక మందంబందు నాలశ్యమందును
మోహాధికవిలాసమూర్ఛలందు
గీ. సర్పశిరముగ కరముల సంపుటంబు
పుష్పపుటహస్తమది మంత్రపుష్పమందు
దానహారతులకు నర్ఘ్యదానమునకు
ధాన్యకుసుమఫలములుగొన దగును సాంబ 35

తా. పైన జెప్పిన రెండు పతాకహస్తంబులు మణికట్లతో జేర్చిననది స్వస్తికహస్తంబగును 4 నది మొసలియందును వివాదమందును భయముతో దుఃఖించుట యందును వర్ణించుటయందును చెల్లును 4 తొడలకు సమముగా రెండు పతాకహస్తంబు లుంచిననది డోలాహస్తమగును 5 నదిమిక్కిలి మందమందును ఆలస్యముచేయుటయందును మోహమునందును విలాసమునందును మూర్ఛయందును చెల్లును 5 రెండుసర్పశీర్షహస్తంబులు సంపుటముగా గూర్చిననది పుష్పపుట హస్తంబగును 6 నది మంత్రపుష్పమునందును అర్ఘ్యదానమునందును హారతినిచ్చుటయందును ధాన్యము పుష్పాలు పండ్లుచేకొనుటందును చెల్లును 6 35

సీ. బాహుమూలమునుంప బడుమృగశిరములు
నుత్సంగమగునంచు నుత్సహింత్రు
నాలింగనమునందు నతిసిగ్గునందును
నామోదకుచగోపనములయందు
నర్ధచంద్రాస్త్రంబునందు శిఖరముంప
శివలింగమగునది శివునియందు
కటకాముఖద్వంద్వగములురుబంధంబు
కటకవర్ధనమనగ దగునది దాని

గీ. పరిణయాశీర్వచనపూజపట్టబంధ
జక్కిణినాట్యరతిఖేదజగ్గదండ
లాస్యకోపోపశమవాక్యలాలనముల
మూఢి తృణరణములకునా మూఢిసాంభ 36

తా. రెండుమృగశీర్ష హస్తములు భుజమూలములందు చేర్చినది ను త్సంగహస్తమగును 7 నది కౌగలించుకొనుటందును మిక్కిలిసిగ్గునం దును అంగీకారమందును స్తనముల మరుగుచేయుట యందును చెల్లును 7 కుడిచేత శిఖరహస్తము నెడమచేత అర్ధచంద్రహస్త ము హృదయమునమీపమున బట్టిజూపినది శివలింగహస్తమగును 8 నది శివునియందు చెల్లును 8 రెండుకటకాముఖ హస్తములు స్వస్తికాకారముగా జూపినది కటకావర్ధన హస్తమగును 9 నది పెళ్ళిదీవనయందును పూజయందును పట్టాభిషేకమునందును జక్కిణినాట్యమందును శృంగారమందును విచారమునందును జటకోలాటము వేయుటయందును కోపోపశమనమును చేయు టయందును తృణమునందును రణమునందును చెల్లును 9 36

సీ. మునుకర్తరీహస్తములస్వస్తికంబుగా
గలయగర్తరిస్వస్తికమన వెలయు
నగపక్షతాగ్రపాదపశాఖలందగు
భ్రమరహస్తయుగంబు బరగి [illegible]
మధ్యమాంగుష్టములాన్నను గాజూపిన
శకటమైచెలగునిశాచరులకు
శిఖరహస్తంబునజేయ్యమానంగుష్ట
మునునితరాంగుష్టమునను గూర్చి

గీ. తర్జనీ మొదలగు వ్రేళ్ళు దగను జాప
శంఖకరముగునది చెల్లు శంఖమునకు
అర్ధశశిహస్తములు రెండు నడ్డముగను
జేర్పగను జక్రమగు నందు జెందు సాంబా 37

తా. పై రెండు కర్తరీ హస్తములు స్వస్తికాకారముగా గూర్పనది కర్తరీస్వస్తికహస్తమగును 10 నదిపర్వత శిఖరమందును చెట్లకొమ్మలయందును చెల్లును 10 రెండు భ్రమరహస్తంబులు సమముగా జేర్చి మధ్యమాంగుష్ఠములు జాపిననది శకటహస్తంబగును 11 నది రాక్షసులయందు చెల్లును 11 శిఖరహస్తములోనుండు నంగుష్ఠమును నితరాంగుష్ఠముతో చేర్చి తర్జని మొదలగు వ్రేళ్ళు జాచిననది శంఖహస్తమగును 12 నది శంఖమునందు చెల్లును 12 అర్ధచంద్రాస్త్రములు నొకటిపై నొకటి అడ్డముగా జేర్చిననది చక్రహస్తమగును 13 నది చక్రమందు చెల్లును 13 37

సీ. అందు వ్రేళ్ళను వంచ నగు సంపుటంబన
నదిసంపుటార్థ గోప్యంబులందు
తగ సూచికరవక్రతర్జనిబంధంబు
పాశహస్తము బంధపాశకలహ
ములకగు మృగశీర్షములక నిష్టకములు
లంకెగా గూర్పగీలకమటంద్రు.
స్నేహావిషయమందు చెందు బతాకము
లొండొంటిపైనుంచి నొప్పమీర

గీ. నందు కడవ్రేళ్ళ నుంచిన నగును మీన
నదియు మత్స్యమందునన మరియుండు

జక్రమునవాడితుద వ్రేళ్ళుజాచియితర
ములముడువగూర్మముగు గూర్మమునకుసాంబా 38

టీ. పైచక్రహస్తమునందలి వ్రేళ్ళువంచి చూపినయది సంపుటహస్తమగును 14 యదిసంపుటమునందును ధనాదుల దాచుటయందును చెల్లును రెండుసూచీహస్తముల తర్జనవ్రేళ్ళను లంకెగాగూర్పనది పాశహస్తమగును 15 యదితాడుతోకట్టుటందును కలహమునందును చెల్లును 15 రెండుమృగశీర్షహస్తముల చిటికినవ్రేళ్ళను లంకెగా వేయుయది గీలకహస్తమగును 16 యదిస్నేహమందును వినయమునందును చెల్లును 16 రెండుపతాకహస్తములు నొకదానిపై నొకటిచేర్చి అందుసంగుష్ట కనిష్టికల జాచినయది మత్స్యహస్తమగును 17 యది మత్స్యార్థమందు చెల్లును 17 పైచక్రహస్తమున వ్రేళ్ళుముడిచి అంగుష్టచిటికినవ్రేళ్ళను జాచినయది కూర్మహస్తమగును 18 యది కూర్మమునందు చెల్లును 18 38

సీ. మును మృగశిరము లిమ్ముగ జతగాగూర్చి
కనిష్టికాంగుష్టముల్ కలయ జేర్ప
నదివరాహకరంబు నగువరాహంబందు
నడ్డంబుగను రెండు నర్ధచంద్ర
కరములంగుష్టముల్ కలయంగ జేర్చిన
గరుడహస్తంబది గరుడనకగు
మఱిసర్పశీర్షముల్ మణికట్టుతో జేర్ప
నాగబంధంబన నతిశయిల్లు

గీ. పరగధర్వణమంత్రజపంబునందు
నురగబంధంబునందును నురగమిథున

ములనిరూపింపపొదరింళ్లమురువుజూప
వనులతరక్రీడలకు నదియగుసాంబా 39

తా. రెండు మృగశీరుష హస్తంబులు జతగాగూర్చి అందుకనిష్టికాంగుష్టములుజేర్చిననది వరాహహస్తంబగును 18 నదివరాహమందు చెల్లును 19 రెండుఅర్ధచంద్ర హస్తంబులు నడ్డముగాబట్టి నంగుష్టములనుజేర్చిననది గరుడహస్తంబగును 20 నదిగరుడునియందు చెల్లును 20 రెండుసర్పశీర్షహస్తంబులు మణిబంధంబులు జేర్చి బట్టిననదినాంగబంధహస్తంబగును 21 నదిఅథర్వణ మంత్రజపమునందును నాగబంధంబునందును నాగదంపతులయందును పొదరిండ్లజూపుటయందును నిర్మలమగు క్రీడలయందును చెల్లును 21 39

సీ. చతురకరంబుల జతగూర్చివాటిపై
సంగుష్టతర్జనులునరజూప
నదిఖట్వమదిఖట్వమందుగుమణిబంధ
మునకపిథంబుల మోసశిజూప
నదిగండభేరుండమనెటిహస్తంబగు
తద్దంపతులయందు దగునటండ్రు
నలపద్మములనెడనమరంగజూపిన
నవహిధమదియన నతిశయిల్లు

గీ. నందమగునాటపాటలయందు సొలపు
కందుకక్రీడలకు కుచకలశములకు
దేవగురుబుధహస్తము దెలివికొలది
కర్మ చేదిష్టానుగుణముగాగలుగుసాంబా 40

తా. పయినచెప్పిన చతురహస్తంబులు నొకటిపైనొకటి జేర్చిఅందు అంగుష్టతర్జనిమధ్యవేళ్ళను జాచిననది ఖట్వాహస్తంబగును 22 నది

పంచమునందు చెల్లును 22 రెండుకపిధహస్తంబులు మణికట్టు తో జేర్చి బట్టినయది గండభేరుండహస్తంబగును 23 నది గండ భేరుండమునందు చెల్లును 23 రెండుసోలపద్మహస్తంబులు మెదకు సరిగా జేర్చిజూపినయది యవహిధహస్తంబగును 24 నదిశృంగార మగునాట్యమునందును విలాసార్థమగు బంతులాటయందును స్తనములయందును చెల్లును 24 దేవతలు గురువులుపండితులు యింకాయితరములను గూర్చియు దేశికహస్తము లూహింపవల యును వారుచేయు కార్యములను బట్టియు నివాసస్థానము జెండా చేష్టలు వాహనములు చేయుకార్యములు యింకాని తరకారణములు నూహించినందుకు నుపయుక్తములగు పైహ స్తములను జూపుచుండిన వారివారి హస్తములగును నవి అర్థా ను గుణములుగా నుండవలయును 40

సీ. అంగుష్టమాదిగా నగునంగుళంబులు
వరవిప్రరాజన్య వైశ్యశూద్ర
సంకరజాతినాసమ్మతంబగుచుండు
హస్తప్రధానాంగుళాదికమున
జాతిభేదంబులజ్జాంగిహస్తంబులు
ప్రస్థరిల్లుసునైదుప్రాణములను
గీ. అట్టిహస్తంబులందగు నంశములను
హస్తభాషానుసరణుల నరయునట్టి
ప్రాజ్ఞులనదగువిబుధలప్రాప్తివలన
కర్తకనుగుణముగ బేర్లుగలుగుసాంబ 41

శా. బొటనవ్రేలుమొదలునైదువ్రేళ్ళును వరుసగా బ్రహ్మక్షత్రియవై శ్యశూద్ర సంకర జాతులనంబడును హస్తములయందు ప్రధానమగు

వ్రేళ్ళచేత హస్తములజాతులు దెలుసుకొన నగును అట్టి హస్తము
నైదు ప్రాణములచేతమాత్రము ప్రస్తరింపబడును వుపప్రాణ
ములు ప్రాణములనే ననుసరించును చిహ్నప్రాణపతార్థటీకా
ప్రాణములు ప్రస్తారయోగ్యములుగావు అట్టిప్రస్తారమునందలి
గురువులు ప్రాణసంఖ్యములుగాను హస్తగుళులగురువులు లఘువు
లకీతిగాను నుంచి ప్రస్తరింపవలయును సర్వప్రస్తరింపగా నగు
హస్తంబులయందలి నృపయోగ్యములను హస్తాభ్యాసానురీతుల నెరి
గియుండు బండితులయొక్క సహవాసమువల్ల నుపయోగముల
ను దగియుండునట్టి పేరులు బెట్టుకుని వాడుకొనవలయును వుదా
హరణము ద్వాదశ ప్రాణములలోను మొదటిదగు. ప్రసారణ
ప్రాణమును రెండవదియగు కుంచితప్రాణముచేత ప్రస్తరించి
కనుబరుచుచున్నాను నారీతిగా మిగిలిననాలుగు ప్రాణములకు
బరస్పర భేదంబులూహింపవలయును ప్రస్తారమునకు గురుతులు
ప్రసారణమునకు (।) నిడుపగీటులు కుంచితమునకు ◡ అర్ధచం
ద్రాకారముగాను యుండును 40

సంఖ్య	అంగుష్ఠము	తర్జని	మధ్యమ	అనామిక	కనిష్ఠ	పేర్లు
1	1	1	1	1	1	అభయము
2	◡	1	1	1	1	పతాకము
3	1	◡	1	1	1	వాయుహస్త
4	◡	◡	1	1	1	అరాళము
5	1	1	◡	1	1	ఐరావతము
6	◡	1	◡	1	1	భృంగము

7	1	∪	∪	1	1	ఖంజరీటము
8	∪	∪	∪	1	1	కటకాముఖ
9	1	1	1	∪	1	ఛురికా
10	∪	1	1	∪	1	త్రిపతాకము
11	1	∪	1	∪	1	విహంగము
12	∪	∪	1	∪	1	మర్కటము
13	1	1	∪	∪	1	నిర్ఘళితము
14	∪	1	∪	∪	1	శింహ్వాము
15	1	∪	∪	∪	1	జింక
16	∪	∪	∪	∪	1	మరుశాణం
17	1	1	1	1	∪	చిరుపల్లవము
18	∪	1	1	1	∪	త్రిశూలము
19	1	∪	1	1	∪	వాయసము
20	∪	∪	1	1	∪	కుకుందము
21	1	1	∪	1	∪	వజ్రశృంగము
22	∪	1	∪	1	∪	గోధీహస్థం
23	1	∪	∪	1	∪	నీచాలనము
24	∪	∪	∪	1	∪	బెబ్బులిహస్థ
25	1	1	1	∪	∪	క్రకచము
26	∪	1	1	∪	∪	అర్ధపతాకము
27	1	∪	1	∪	∪	జలూకము
28	∪	∪	1	∪	∪	మకరము
29	1	1	∪	∪	∪	చంద్రకళా
30	∪	1	∪	∪	∪	సూచిహస్థం
31	1	∪	∪	∪	∪	శిఖరము
32	∪	∪	∪	∪	∪	పూర్ణనాభమ

సీ. అభయపతాక వాయువయరాళై రావ
తముభృంగఖంజరీటంబుకటక
ముఖచురీత్రిపతాకమునువిహంగముమర్క
టమునిర్ధళితవనాటముల రేడు
జింకయు మరుబాణ చిరుపల్లవత్రిశూల
వాయసంబుకుకుందవజ్రశృంగ
గోధినీచాలసగురు శరభంబుభ్రక
కచమర్ధమగుబతాకముజలూక

గీ. మకరచంద్రకళాహస్త మరయసూచి
శిఖరమునువూర్ణనాభముల్బెల్వుమీరి
ముప్పదియు రెంసుహస్తముల్మదముఁశోడ
కుంచితప్రసారణంబులుగూర్పసాంబ 42

తా. ప్రసారణప్రాణమును కుంచితప్రాణము చేతప్రస్థరించినయెడల 32 అసంయుతహస్తములు బుట్టును వాటినామంబులు ప్రస్థార పంక్తులు పైచెక్రమున వివరింపబడియున్నవి. పైరీతిగా ప్రసారణపుంఖితములు ప్రస్థరించిన 32 ప్రసారణ అపవేష్టితములు ప్రస్థరించిన 32ను ప్రసారణ ప్రేరితములు ప్రస్థరించిన 32 వెరశి 128 అను లోమసంయుత ములువిలోమ సంయుతలు 128 వెరశి 256 అసంయుత హస్తములు బుట్టులు గ్రంథవిస్తారభీతిచే సంక్షేపింపబడెను 42

సీ. వృద్ధిఃటికరమునందూర్ధ్వ భాగంబున
ద్విగుణాంకములునిల్పి దేజరిల్లు
తొలిప్రాణసంఖ్యల తోడరిమొత్తము జేసి
యందుపై నొక్కటినమరగూర్ప

ప్రస్తారపంక్తిని బ్రబలు హస్తంబగు
నుద్దిష్టములు నష్టలాహ్వయమగును
నరయుస్థాంకంబు నద్గింపనౌలివగు
నందోటినిగూర్చి నరయుమొనర్ప

గీ. మూరు ప్రాణంబులగునష్టమున్మములను
విబుధవరులకెఱుకసంపికుణమున
నితరమర్మంబులెల్లను నెరుగవలయు
పార్వతీచిత్తమోదమాంసాహిసాంబా 43

తా. హస్తోద్దిష్టప్రశ్నమనగా పై చెక్రములో ప్రస్తారరీతిగా వేయు హస్తములయందు దనకిష్టమగు హస్తమునిచ్చి యిది ప్రస్తారహస్తములలో యన్నోవహస్తమని అడుగునప్పుడు యాహస్తముపైనివరుసగా 1 2 4 8 16 యీఅంకెలు వేశినందుదోలి ప్రాణంబులపైనుండు సంకములు గూడి మొత్తము చేయగా వచ్చెడిసంఖ్యగల హస్తమునిదియని చెప్పవలయును నష్టప్రశ్నము అనగా యిన్నో హస్తమెట్లుయుండునని యడుగగా నాసంఖ్యను సగముచేయగా నదిదోలి ప్రాణసంఖ్యయగును పటుగానిచో నందు మరియొకటి గూర్చియరచేయ రెండవ ప్రాణసంఖ్యమగును వుదాహరణము పైప్రసారణ ప్రాణమును కుంచితప్రాణముచే ప్రస్తరించిన 32 హస్తములుబుట్టును అందు 15 హస్తమెట్లుండునని యడుగగా అది బేసిసంఖ్యగనుక సగముగా నెరదు అందుమరియొకటి జేర్చిన 16 నగును నదిసగము జేసిన 8 వచ్చును గనుక మొదటిది అంగుష్టము ప్రసారణ చిహ్నముగలదగును అనంతరమున యెనిమిదిని సగము చేసిన 4 నచ్చునుగనుక తర్జనవ్రేలు కుంచితప్రాణముగలదగును అటువలెనె 4 సగము చేయ రెండువచ్చునుగనుక మధ్యమము

ను కుంచితప్రాణమునే చందుమనటువలెనె అనామికయుకుం
చితప్రాణమాయెను అంకస్థానమున నొకటియున్న దిగనుకనందు
మఱియొకటి గూడిన రెండువచ్చును నడియర చేయ్యి నొకటియ
గును గనుక కనిష్ఠిక ప్రసారణప్రాణమునుపొందెను అంగసంఖ్యలు
1-◡-◡-◡-1 వచ్చును ఈవిధి స్వర తాళప్రస్తారములయందును
బనికివచ్చును వీనికెవృద్ధిట్లము కుంచిత ప్రాణములపైనున్న
యంకములుగూడిన 14 వచ్చును నందున నకటిచేర్చిన 15 వచ్చు
నుగనుక పది హేనోహస్థమని తెలియును యీరీతిగనంతటను
గ్రహింపవలయు 43

సీ. సదనులంబగుకర సముదాయముల కెల్ల
స్థానబేదమునిట్లునంచుదంబు
దలకుపై భాగంబుదగ జేర్పగానగు
చంద్రతారేణవ్యామచరములందు
నాకవియచ్చకీనగపయోదములందు
పూర్వజన్మచ్యుతి నుప్పనుటందు
నిటలతటంబందునిడసగు ప్రారబ్ద
నిజప్రమాణములందు నేర్పుగాను
గీ. ముఖమునందును దల్ప్రవాతమూర్ఛలందు
శ్రోత్రములశ్రృతిచయప్రియుస్తూక్తులందు
నాశికంబుననాశ్చర్యసనటలందు
నోటియుందదివద్దననొవ్వుసాంబా 44

తా. సమస్థమగు హస్థములకుతదుక్తార్థనిష్పాదకంబగు స్థానబేదంబు
లచే రసస్ఫులనంబు గాసుండునట్లునీనియమంబులు బూర్వభర
తాచార్యులచే విధింపబడెను నవియుట్లన్న చంద్రునియందును

ధ్వజమునందుసుఖకాళమునసంచరించుగ్రహనక్షత్రవిహంగాదు లందును పూర్వజన్మజ్ఞానమునబలుకుటయందును వాటివాటికి జప్పంబడుహస్తంబులెల్లను దనదలకుపైభాగంబునందు జేర్చిజూ పందగును ఆరీతిగానే ప్రారబ్ధంబునందును ప్రమాణముచేయు టయందును నడినెత్తియందు జేర్చి చూపందగును దనదలవ్రాత యందును మూర్ఛయందును ముఖమునందు జేర్పవలయును వేదశాస్త్రి పురాణేతిహాస స్మృతివినోదాను లాలించుటయం దును ప్రియుని వాక్యంబుల వినుట మొదలగువాటియందు చెవులయందును నాశ్చర్యమును చెందుటయందు నాశికమం దును ఆదిసూడదనుటయందు నోటియందును హస్తంబుల జేర్చి చూపవలయును 43

సీ. చెక్కిళ్లశృంగారచెర్యజూపుటలందు
చుబుకంబునను దుఃఖసూచనందు
కంఠంబునను బాశగళవిదారణలందు
మంగళసూత్రసన్న్యాసమందు
పురమునదనప్రాణవ్యాహాఘటనమందు
బతికుహూహాలములుబలుకుటందు
కుపితగర్వవిషాదకుచభూషణములందు
ప్రాణపదంబెడబాయుటందు
గీ. బాహుమూలంబునను మోహాటలమందు
బార్శ్వశూలసహచరభ్రాతృబహుళిపుల
నికటనిరుపద్రవములందు నేర్పుటందు
నుదరమునబుత్రపౌత్ర్యలందొప్పుసాంబా. 45

టా. శృంగారచర్యలజూపుటయందు చెక్కిళ్లయందును దుఃఖసూచకము

నను గడ్డమునందును త్రాడుచే నురివేయుటయందును గొంతుక కోయుటయందును మంగళసూత్రమును ముడివేయుటయందు ను బహుమానమును చేయుటయందు వేయి పుష్పదామబన్న సగములనర్పించుటందు కరమునందును దనమనోభిలాషమును చెప్పుటయందును సఖునిసంతోషచర్యలు చెప్పుటయందును, కుచ్ఛితమునందును గర్వమునందును దుఃఖమునందును స్తనఅలం కారాదులందును ప్రాణపదంబెడబాయుటయందున్ను పతాకమున జేర్పవలయును. మోహపటలమందు బాహుమూలములయం గును స్నేహితులయందును తోబుట్టువులయందును అనేకమను టను విశాలమునందును సమీపమందును భయములేదనుట యందును నో కరికి సేర్పుటయందును కార్యములను జేర్పవల యును బుత్రునందును పౌత్రులందును కడుపునందు జూప వలయును. 45

సీ. కటియందు వాహన కనకపీఠములందు
క్రిందికదోలోకకినుకలందు
ముందుకుతత్కాలమునగూర్చి విధులందు
వెనుకకుగత కథావిధులయందు
పైకిరాబోయెడి బలునర్తనములందు
కార్యంబులనుజ్ఞాప్తి బలమునందు
వెనుకకుముందుకు వికలవివాదములందు
క్రిందికిమీదికి కినుకయందు.

గీ. తత్తదుక్తంబుల[illegible]తులగూర్ప
రసము భిన్నంబుగాకనురక్తిగల్గి

బుద్ధిబురుషార్థములబొందబోలునంచు
నారదునకును బలికెను నలువసాంబా 46

తా. వాహానమునందును పీఠమునందును కటిప్రదేశమునందు జేర్పవలయునునరకమునందు దుఃఖమునందు క్రిందునకును వర్తమానార్థములయందు ముందునకును గతకాలార్థ ములందు వెనుకకునుముందురాబోవు ననెడియనేకార్థములయందు పైభాగమునందును జ్ఞప్తిశో బలుకుటయందు ప్రక్కల యందును మతిచెడుటయందును దేహమునుగు ర్తెరుగక యుండుటయందు వెనుకముందులకున్ను, ఏచాలమునందు క్రిందమీదలకున్ను వాటివాటికి చెప్పబడుహస్తములు జేర్చి చూపిన రసము భంగము చెందక వినోదకరములై బురుషార్థసిద్ధిని భూమియందు బొందగలరని నారదునకు బ్రహ్మదేవుడు జెప్పెను

యిది శ్రీ భరద్వాజ సగోత్రోద్భవ వేదుల యజ్ఞేశ్వ
తనూ భవ సీతారామ శాస్త్రివిరచితంబగు భరత
సంగ్రహంబునందు తదుక్త సంగ్రహ
టీకా సమేతంబుగాభావా
ధ్యాయమునందు
హస్తప్రకర
ణంబు
సం వత్సరా ణ[illegible]ము



రసప్రకరణము.

నాయికాలక్షణములు.

సీ. అగయురసాలంబమగు స్త్రీలుబురుషుల
కును నాయికానాయికులనదగును
బంతియందనురాగ వతిస్వీయబరకీయ
బరబురుషానంద భరితయగును
సంకురయవ్వనయగు ముగ్ధయసమాన
ప్రౌఢామదనమధ్యవిను ప్రగల్భ
కేళీకళాపాను కృతిదానెరుంగని
తారుణ్యయువిహిత తన్వియండ్రు
గీ. యవ్వనసమన్వితయుజ్ఞాత యవ్వనియగు
భయము ప్రౌఢాన్యరతిపతి భరనవోఢ
యండవిస్రబ్ధయునవోఢయగునుకొంత
పరిచయంబునుగలిగియు ఃరసాంబా 47

తా. నవరసంబులకు నాలంబనోద్భూతములగు స్త్రీలు బురుషులు నాయికా నాయకులగుదురు నందు పతియందు నమరాగము గలది స్వీయ్యాయగును బరబురుషులయందు గలననురాగమును నన్యులకు దెలియనియ్యక గూఢముగు ప్రవర్తనముగలది పరకీయ్యాయగును నందునంకురమగు యవ్వనముగలది ముగ్ధయగును నీడులేనిశిగ్గుమదముగలుగునది మధ్యమయగుడు కేళీవిలాస

ములయందలి నేర్పుగలది ప్రగల్భయగును తనకుఁ దెలియంగని
యౌవనముగలది అజ్ఞాతయౌవన యగును తెలియునట్టి యౌవ
నముగలది జ్ఞాతయౌవనయగును భయము సిగ్గుపరాధీనము
గలిగి పతిచే భరియింపబడునది నవోఢయగును ప్రౌఢలక్షణము
లలో కొన్ని మాత్రము గలుగునది విస్రబ్ధనవోఢ యగును 47

సీ. పరసతీరతుడగు పతియందుసతమును
ధ్వన్యధీరపరుషవ్యంగ్యములువల్కు-
మధ్యధీరాధీర మఱియుల్లుబల్కుయ
ప్రత్యక్షకోపోక్త యగుచునుండు
ఇరువురులోఁదనహీనత నెరుగుపై
సమలక్షణయును జేష్ఠాకనిష్ఠ
యన్యస్త్రీసంభోగియగు పతిన్గనుగొని
రత్యుదాసీనధీరప్రగల్భ
గీ. నట్టిపతియందుతాడనపాటనములను
రవళిగావించునదియధీరప్రగల్భ
గమ్యదాగగుణాధీరధీ రప్రగల్భ
నదియు జ్యేష్ఠకనిష్ఠ నన్నలరుసాంబ 48

తా. పరసతీ సంభోగము గలపతియందు కఠినమగు ధ్వనితోఁచు
వాక్యములు బలుకునది మధ్యధీరయగును పైరీతిగ బల్కుచు
గూఢము లేని కోపముకలది మధ్యధీరాధీరయగును యిరువురి
లోను తనకగు తక్కువను దెలసి పైలక్షణంబులతో గూడునది
న్యూనాధికములనుబట్టి జ్యేష్ఠాకనిష్ఠ యనబడును అన్యస్త్రీసం
భోగముగల పతినిజూచి రతియందు ఉదాసీనముగలది ధీరప్రగ
ల్భయగును నాప్రకారమగు పతినిజూచికొట్టుట నిరోధించుట

మొదలగునవి చేయునది యధీరప్రగల్భయగును పై కెందులక్ష
ణముల తోఁగూడునది ధీరాధీరప్రగల్భ యగును అదియును
న్యూనాతిశయముల చేత జ్యేష్ఠాకనిష్ఠా భేదములను పొందును 48

సీ. అవివాహితయునయ్యు నదితల్లిదండ్రుల
యాధీనచారిణి యగునుకన్య
పరిణయమగునట్టి పరపురుషానుభో
గినిపరోఢయనంగ గీర్తిచెందు
సురతగోపనగుప్త సుగతాగతావర్త
మాన భేదంబుల మఱిత్రివిధము
దనయభిప్రాయంబు దపులువారికిదక్క-
నెఱుగనియ్యనిదరుణియువిదగ్ధ

గీ. నదిక్రియావాక్యచతురతనొనలుండ్రు
లక్షితయనంగ బయలగునట్టిసురత
వ్యాపకాంచితయనగను వ్యాప్తమగును
కులటబహుపురుషులతోడ గూడసాంబా 48

తా. వివాహములేక తల్లిదండ్రుల స్వాధీనముననుండి జారత్వము
చేయుచుండునది పరోఢయగును సురతగోపన గుప్తయు ఆగత
ము అనాగతము వర్తమానము అనుమూడువిధంబులగు దనము
నోగత మగుయభిప్రాయమును దనప్రియునకు దక్క-నితరుల
కు దెలియనియ్యనిది విదగ్ధయగును మఱియు నది క్రియావిదగ్ధ
వాక్యచతురవిదగ్ధయని రెండువిధములు కొంతకొంతబయలగు
నట్టిసురతవ్యాపకము గలది లక్షితయగును బహుపురుషాను
రాగముగలిగి ప్రవర్తించు నదికులటయనబడును 48

సీ. తనమనసంకేతమా తలనిరోధతగూర్చి
నాలోచనము చేయు ననుశయాన
నదిభావ్యసందర్భ వర్తమానములండ్రు
దనతరిజారబోధనయుముదిత
పతిసమీపమునుత పతిగూడిక్రీడింప
బలసాహసికప్రతి భాచతురయు
తనరంకుకొంచము దగబయల్పడినను
సమయోచితగ్గోప్య సమధికగును

గీ. తంద్రచేతనుతనజార తనముబల్కి-
రోదనాదులదనయందు రోషముడిగి
కనికరముబుట్టబతిమది గరుగజేయు
గాంతనపలాపచతురన గనుగుసాంబ

తా. తనను సంకేతస్థలమును నరికట్టుటచేత యాలోచించునది యనుశయాన యగును నది భావియనుశయాన ఆసందర్భఅనుశయాన వర్తమానయనుశయాన యని మూఁడువిధములు తన సమయమును జారునకు బోధించునది ముదితయగును తనజార తనము కొంచము బయులగునప్పుడు సమయోచితముగా గోప్య పరచుసామర్థ్యము గలది ప్రతిభా చతురయగును తనజారత్వము భయముచే చేప్పించును రోదనాచులచేత తనయందు కనికరము బుట్టునట్టుబతిమనస్సును గరిగించునదినపలాపచతురయగును. 50

సీ. సామాన్యద్రవ్యాను సరణిగాబహుపురు
షానురాగిణియన సమ్మతిల్లు

నదివివాహితగాని యదిజాతిసామాన్య
గలవివాహిత్యయున గంతుకగును
గూఢసామాన్యన ఘుడుగతించిన వెన్క
నట్టివ్యాపకమున నలరునదియు
బతిసాధ్యస్వాధీన పతికసంగను జెల్లు
వాసకసజ్జికా వచ్చుప్రియున

గీ. కనుగుణంబుగ కేళీగృహంబునాత్మ
లనుసలంకారముగ జేసి నలరుచుండ
పతియురానందులకుమది పరితపింప
విరహావృత్కంఠి తననది వెలయుసాంబా 51

తా. ద్రవ్యమునాశ్రయించి బహుపురుషులయందు ననురాగముగలది సామాన్యనాయిక యగును సందువివాహముచేసినది జాతిసామాన్య యనియును వివాహముగలది పైరీతిగాప్రవర్తించుచేని యగంతుకసామాన్య యనియును వివాహముగలిగి మగడుచనిపోయిన వేనక పైలక్షణములతో ప్రవర్తించునది గూఢసామాన్యయనియును చెప్పబడును పతినిస్వాధీనము జేసుకొను స్త్రీ స్వాధీనపతికయగును వచ్చుప్రియునకు దగునట్లు కేళిగృహంబును దనశరీరమును నలంకరించుకొని సంతోషముతో నెదురుచూచుచుండునది వాసకసజ్జిక యనంబడును. పతిరాకుండునకు మనంబున దుఃఖించుచున్న యది విరహోత్కంఠిత యనంబడును 51

సీ. సంకేతమగుచోట సఖునిగానక గుంద
నదివిప్రలబ్ధయనంగ నొప్పు

పరసతిసంభోగపరుడగుపతిగాంచి
కోపింపఖండితకోమరుమీరు
నారీతిపతిగాంచి సలగికోపింపంగ
డీకొన్న భావిఖం డితయునగును
గడుగోపమునబ్రియు న్గదలిం విగలగుగాం
తనుగలహాంతరి తనగయగును

గీ. పతియు దేశాంతరముబోవ బడిబలుమరు
బలువరించినబ్రోషిత పతికటండ్రు
సఖునిగార్చిజనగనభి సారికయగు
నదియుజోన్నతమోపర్తు లనిరిసాంబా 52

తా. సంకేతస్థలమున బ్రియునిగానక చింతించునది విప్రలబ్ధయగును అన్యస్త్రీసంభోగపరుడగుపతియందు కోపించునది ఖండితయగు నం బతును నట్టిపతియందు పైలక్షణములుజూచి గోపింపబూనునది భావిఖండితయగును సఖికముగ గోపంబున బ్రియుని వెళ్లగొట్టి చింతించునది కలహాంతరితయగును పతిదేశాంతరము బోయెనని మాటిమాటికీ చింతించునది ప్రోషితపతికయగును తనుబ్రియునిగార్చి జనునది అభిసారికయగును నది జ్యోత్స్నతి మోపర్తియని రెండు భేదంబులుగా నుండు. 52

సీ. అగుగుసూరికినగం డనిభావివిహారంపు
సరశేనూంచుగ భర్తృకయు
నటులేగజూచిరా నగుమన్మధార్తి
కలప్రవభర్తృతి కయుగుసండ్వ
రాబోవుదేశాంత రమునుండియనుముద
శ్యామసమాగమి ష్యత్పతికగు

నటురానరశియా నదించునదిసమా
గఛత్పతికయన గణనచెందు

గీ. నన్యసతులనుగూడిన యనుగుజూచి
కోపఘూర్ణితయగుదాని కోమరుగాంచి
ప్రియుడులాలింపశాంతిలు ప్రీతచిత్త
నరయలఘుమాననతియన నగునుసాంబా 53

తా. దనప్రియుడు నూరునకుబోవునని ముందురాబోవు విరహమును గూర్చి దుఃఖించునదిగ ఛత్పతికయగును నాప్రకారము మగడు నూరునకుబోవ జూచి రాబోవుమన్మథ బాధలచే విరహాదుల దుఃఖించునదిగ ఛత్పతిక యగును దనపతి దేశాంతరమునుండి రాగలడని సంతోషించునది అగమిష్యత్పతిక యగును అప్రకారముగా రాజూచి ఆనందించునది సమాగఛత్పతిక యగును అన్యస్త్రీలతోగూడియున్న పతిపై కోపముచేత గలుగుదానిరీతి జూచి ప్రియుడు లాలనసేయుటచేత శాంతించి ప్రియముగల చిత్తముగలది లఘుమానవతి యనంబడును 53

బగసతీనామంబు బలికినబతిపైని
కోపితయగుదాని కోమరుగాంచి
యానబెట్టుటచేత మానశాంతియునొంద
మధ్యమానయనంగ మరిజలంగు
చిహ్నలగ్గనుగోప చిహ్నితపాదప్ప
ణాములుగుమానమందురవని
తృప్తయతృప్తతృప్తాతృప్తలసమూహు
దెనవులనందురు దెరవలెల్ల

గీ. నందుగర్వితలెన్నంగ నైదుగురగు
రూపతారుణ్యవిద్యావిరూఢగతుల
ప్రేమయుక్తమానములచేత బెంపుచెంద
నందువక్రోక్తులొకతరి నగునుసాంగ 54

తా. బరసతీనామంబు బలుకు పతిపైని కోపించు నాయికను జూచి నాయకుడు ప్రణామాదులను చేయుటచేత శాంతించునది మధ్య మానయగును పరసతీరతుడగు నాయకుని చిహ్నములుజూచి కోపోద్దీపితురాలగు నాయికా పాదంబులపై బడి నాయకుడు ప్రార్థించుటాదియగునవి గురుమానమనంబడును నాయకుని వలనపూర్ణముగా తృప్తినొందునది తృప్తయనియు తృప్తిలేనిది అతృప్తయనియు నొకప్పుడు తృప్తియు నొకప్పుడు అతృప్తియు గలుగునది తృప్తాతృప్తయనియు సకలమగు స్త్రీలు మూడు విధములుగా నుందురు. అందుగర్వితలు నైదు విధములుగా నుందురు 1 రూపగర్విత 2 యవ్వనగర్విత 3 విద్యాగర్విత 4 నిరూఢగర్విత 5 ప్రేమగర్విత అందు క్రమముగా బలుకులు వక్రా నొకప్పుడు గలుగును. 54

సీ. పతిపరసతికిలోబడదాని చిహ్నము
లగనిగుండు డెందముగలుగ నన్య
సంభోగఖేదనం సమ్మతిల్లును దాని
దాశిగానగుటయు దగునటండ్రు
వక్రోక్తులను నొప్పవలయు నొక్కొకతరి
ప్రియుడు ప్రియము సేయ ప్రియము సేయు
నదియు నుత్తమప్రియునకు దగురీతుల
మారుసేయుచునుండ మధ్యమయగు.

గీ. నధమప్రియుఁడు హితంబుఁదు నాచరింప
దివిరహితవుగ వర్తిల దివ్యాదివ్య
దివ్యజాదివ్యలనగను దేజరిలుదు
రందు భేదంబులూహ్యంబులగును సాంబా 55

తా. దగఁబతి బరసతితోఁ గూడిన దాని చిహ్నములుజూచి విచారించునది నవ్యసంభోగదుఃఖిత యగును నట్లుగూడుపనది దనదాశీయగుటయు గలదనంచు వక్రమగువాక్యములు వికల్పముగా వచ్చును బ్రియుఁడునకు బ్రియముజేసినను దాను బ్రియముసేయునది యుత్తమనాయిక యగును బ్రియుని హితాహితంబులకు మారుసేయునది మధ్యమనాయికయగును బ్రియుఁడు హితవుజేసినను దానహితవు గావించునది అధమనాయిక యగును దేవతాస్త్రీలు దివ్యలనియును మానవస్త్రీలు అదివ్యలనియును దేవతాస్త్రీలకు మానవులకు బుట్టువారు దివ్యాదివ్యలనియును చెప్పబడుదురు వుదాహరణము వరూధిని దమయంతి శకుంతల మొదలగునవి 55

సీ. యిలపద్మినీ చిత్రిణీ శంఖినీ హస్తి
నులు శశవృషమృగాశ్వలనుగూడ
బహుస్వీయసామాన్య బరకీయ్యలనవ
స్థాభేదములన వాంతరితలగును
తగ కలహాంతరితయు మొదల్ఖండితా
వస్థచేగోపింపవాడుజనిన
తరివిరహోత్కంఠతను జెందురీతిగా
వెసనభిసారికా విప్రలబ్ధ

గీ. గానసీయవస్థాభేదగతులగణన
చేష్టల రసములయందు చెల్లుచుండు
భేదము లెఱింగి పేరులు పేరుకొనగ
నగునటంచును శాస్త్రజ్ఞులనిరిసాంబ 56

తా. భూమియందు పద్మిని చిత్తిని శంఖిని హస్తినీలను నాలుగుజాతుల స్త్రీలువరుసగా శశవృషమృగహయ జాతులను నాలుగుజాతులపురుషులనుగూడుటయందు ప్రియముగలవారలై యుందురు వారు స్వీయాసామాన్య పరకీయలును నవస్థాభేదములచే నవాంతరత్వమును పొందుదురు మఱియు కలహాంతరిత ఖండితావస్థచే కోపింపగా భర్తృజనిన వెనుక విరహోత్కంఠితను పొందునట్లు అభిసారిక విప్రలబ్ధయు నగును గనుక నీయవస్థాభేదముల యొక్క నామములు చేష్టలయందును రసములయందును చెల్లును అనగా నీభేదములు తత్తత్కాలానుసరణిగా నూహించి వాడుకొనవలయు ననుట యిదియె విద్వాంసులయొక్క అభిప్రాయము. 65

—*నాయకలక్షణములు*—

సీ. ధైర్యకృపాసత్యదార్ఢ్యదేహోదారు
డగును ధీరోదాత్తుడనగ జగతి
దర్పమాత్సర్యభేదకదక్షుడగువాడు
ధీరోద్ధతుండన దేజరిల్లు
ధీరశాంతుండగు ధీయుతశాంతుండు
ధీరలలితుండు భోగదీపితుండు
నిట్టివాండ్రకు గార్యనిపుణత్వచతురతా
నలువురు ననుగులునగుదురండు

గీ. కుపితయగు నాయకకుఁ బ్రేమ గుదురఁ జేయు
పీఠమర్దుండు నొకవిద్య ప్రీతుఁడగును
విటుఁడు చేటుఁడు సంధానవిద్యలుండు
దూషకవిదూషకాఖ్యలఁ దొడరు సాంబ

తా. ధైర్యము దయాసత్యము దృఢదేహము మనోబలము గలవాఁడు ధీరోదాత్త నాయకుండగును దర్పము మాత్సర్యము మాయా సమర్థత్వము గలవాఁడు ధీరోద్ధత నాయకుండగును శాంతము బుద్ధియు గలవాఁడు ధీరశాంతుండగును సకలభోగ సమన్వితుఁడు ధీరలలితుఁడగును నిట్టి నాయకులకు గార్యనిర్వాహకులగు నలువురు మిత్రులుగలరు అందు కుచ్ఛిదముగల నాయికకు నాయకుని యందు బ్రేమగుదుర జేయువాఁడు పీఠమర్దుం డనబడును యేకవిద్యా ప్రియముగలుగువాఁడు విటుఁడనంబడును. సంధాన చాతుర్యముగలవాఁడు చేటుఁడనంబడును. దూషణస్వభావము గలవాఁడు విదూషకుండనంబడును. 57

సీ. అన్యోన్యసందేశ మమరఁ గూర్చును దూతి
మఱి దాశిదాశి సమానగుణము
బ్రియునిఁ బొద్దకుఁ బోవ బ్రేరేపణము సేయు
వేలదుకయగు బ్రాతివేశినియన
సైరంధ్రిసాధ్వియై సామంతనృపవధూ
రంజితాలంకార రచనచతుర
పతికనుకూలవతా పద్ధతుల్గరపెడి
పణితిశిక్షికయన బరగుచుండు.

గీ. చెతురసంధానచేటినా చెల్లుదాది
బాలధాత్రియిలింగి నివ్యాజయోగ

చేతశిల్పిని శిల్పిని చెనటిహాస్య
నర్మసఖినర్మసఖి యననగునుసాంబా 58

తా. పరస్పర సందేశమును గూర్చునది దూతికయగును. నౌకరీ జేయునది దాశీయగును దనతో సమానురాలు సఖియగును ప్రియునియొద్దకుబోవ ప్రేరేపణముచేయు బోరుగింటిది ప్రాతి వేశినియగును సంసారిగానుండి సామంతరాజ కాంతలు సంతో శింపనలంకారములను జేయుచుండునది సైరంధ్రియగును. పతికి అనుకూల మార్గములను వుపదేశించునది శిక్షికయగును సంధా నచతురతగలది చేటియగును దన్నుబెంచు దాశీపుత్రి ధాత్రే యియగును కపటయోగ చాతుర్యముగలది లింగనియగును గృహమున చిత్రకర్మలు జేయునది శిల్పినియగును పరిహాసము లు బలుకునది హాస్యయగును మిక్కిలి వినయవిధేయములు గలుగునది నర్మసఖియగును. 58

సీ. నేకపత్నివ్రతుండిలననుకూలుండు
దాక్షిణుండగు వనితాసముండు
మున రాధియగుదన్ను నదివెళ్ళగొట్టిన
న్బొకదృష్టుడు ప్రియురాలుకబలుకు
పనులను జేయునంగనల శిక్షించుడు
పతివిటుండగు పతిపరిణయుండు
ప్రియురాలుపలికిన ప్రియము నుత్తముమాను
మాయగోపితుపగుమధ్యముండు

గీ. భయగృపాలజ్జలను దానుబారదోలు
గాముక్రీడవిచారణాకరుడధముడు

తనరు భేదమవస్థాంతరగతులను
యీర్ష మానాదులును లేవు యిందు సాంబా 59

తా. ఏకపత్నీవ్రతముగలుగువాడు అనుకూలనాయకుం డనబడును అనేకులగు స్త్రీలయందు సమానమగు నభిప్రాయంబు గలుగువాడు దక్షిణనాయకుండనబడును అపరాధియైన దన్ను నాయిక వెళ్ళగొట్టినను తానుబోక ప్రియవాక్యములు బలుకువాడు ధృష్టుడనంబడును స్త్రీలయందు గపటము జేయువాడు శఠుండనబడును జారుడు ఉపపతి యనంబడును వివాహము జేసికొన్న వాడు పతియనంబడును ప్రియురాలు దిక్కుపైని నలిగినను దాను ప్రియము నే జేయువాడు వృత్తిము డనంబడును గపటముగాన రాకుండునట్లు సంచరించువాడు మధ్యముండనబడును భయము దయాశిగ్గు లేనివాడై కామక్రీడాప్రధానము గలవాడు యధముడనంబడును అవస్థలకు నవాంతరత్వములు గలుగును యీర్షామానాదులు యిందు గలుగనేరవు 59

సీ. రతిహాస్యశాంతవీరాద్భుతరౌద్రక్రౌ
సాధయానకముభీభత్సములను
సవరసంబులునం దెసయును స్త్రీపురుషుల
కగుభోగగోష్ఠి కాంతురయరతియు
విస్త్రతిదర్శనచిత్రవికసనహాస్యంబు
విబుధమిత్రవియోగవిరతిగరుణ
నరిసేయునపచారమందు బుట్టినమనో
జ్వాలనంబుక్రోధమై జలగుచుండు
గీ. పొందదగనట్టి కార్యంబు బొందగోరు
టందుగలగోర్కె నుత్సాహమండ్రుబుధులు

క్రూరవాగ్రూపములజూచి కెరలనర్థ
శంక మేభీతియననతిశయిలుసాంబ 60

తా. శృంగారరసము హాస్యరసము శాంతరసము వీరరసము అద్భుత రసము రౌద్రరసము కరుణారసము భయానకరసము భీభత్స రసము అని నవరసములు గలవు అందు స్త్రీపురుషులకు గలుగు సంభోగకోర్కె శృంగారరస మనబడును వికృతిదర్శనము వలనగలుగు మనోవికసనము హాస్యరసమనబడును పండితుల యొక్కయు స్నేహితుల యొక్కయు వియోగమందు గలవిరతి కరుణారసమగును శత్రువులు జేయు నపచారమందు బుట్టిన మనస్సుయొక్క ప్రకాశము క్రోధమనబడును పొందుటకు నలవిగాని గార్యములను పొందగోరు కోర్కెయుత్సాహరస మగును క్రూరమగు వాక్యములు రూపములు వినుట చూచుట మొదలగువాటిచే గలుగుఅనర్థశంక భయానక రసమగును 60

సీ॥ నరరక్త మాంసాస్థికముల జూచుటచేత
బరగనహ్యతయె భీభత్సమగును
అవికారముల చేతనగు మనఃప్రజ్వాల
సంబుద్రవమనంగ నమరియుండు
మన్నించునస్తువుల్మాటలు వినిగన
చందుసంతోష మాశ్చర్యమగును
విషయవైరాగ్యముల్విస్తరిల్లగ జేయు
మానసనిశ్చయంబునిరిశాంతి

గీ. అందురితియవ్వసము లెవ్వనాశ్రయించి
వచ్చుచున్నవో వారెయాలంబనములు

వృద్దీపనములు వసువమోవ్యాహచేష్ట
లళిశుకపికాదులగు తటస్థములుసాంబా 61

తా. విశేషములగు రక్తమాంస అస్థిసముదాయములు జూచుటచే తగలుగు ననహ్యము భీభత్సరసంబనబడును అపచారములచే నైన మనస్సుయొక్క మంటయే రౌద్రరసంబనబడును గొప్ప జేయదగు వస్తువులు మాటలు గనుటచేతను వినుటచేతను నగుమనోల్లాసము హాశ్చర్య రసంబగును విషయములయందగు వైరాగ్యమును వృద్ధినొందచేయు మనోనిశ్చయము శాంతరసంబగును యిందుశృంగార రసప్రధానమగు యన్వనముగల నాయికా నాయకులు ఆలంబనమనంబడుదురు నయనస్సుధనము చేష్టాసమూహంబులు వృద్ధీపనములనంబడును కాలము చిలుకలు కోవిలలు మలయూనిల చంద్రాదులు తటస్థము లనంబడును

సీ. భాసురంబైనవి భావాదికముచేత
గలరసముత్పన్న కలనచెంది
బాహ్యప్రకాశమై బరగుకటాక్షభ్యా
విక్షేపమనుభావ వితతులగను
నిష్క్రియాంగత్వంబు నెగడుస్థంబమనంగ
నతిమోహతరమూర్ఛ మగుప్రళయము
కన్నీళ్ళకలనచే గలగజృంభణమగు
జమటస్వేదమనంగజలగుచుండు

గీ. విమలకంపితస్వరమగు విస్వరంబు
నగునుపులకాంకురము రోమహర్షణంబు
వణుకుకంపము వెలివెలివర్ణమండ్రు
విదితకొందరుసాత్వికవితతిసాంబా 62

తా. ప్రకాశమానంబగు విభావాదికముచేత గలుగురసము వుత్పన్న మై పైకి ప్రకాశించును, కీగంటి ప్రసారములు భ్రూవిక్షేపములు అనుభావసముదాయంబగును అంగముల యోక్క వ్యాపారరాహిత్యము స్తంభమనంబడును అతిమోహమున గలుగుమూర్ఛ ప్రళయమగును కన్నీళ్ళు కలనజృంభణమగును చెమట స్వేదమనబడును దగ్గదస్వరము విస్వరమగును పులకాంకురము రోమహర్షణమగును వణుకు కంపమగును వెలవెలత్వము వివర్ణమగును యిందు కొందరు సాత్వికసముదాయంబు లేదని చెప్పిరి 62

సంచారిభావములు

—o—

సీ. విమలమైన గతిచ్ఛవిశి నెలిగాకుండ
వెంటసంచారులై వెలయుచుండు
నవియుసంచారింబు లనబడుగోర్వ్య లే
కుంటని ర్వేదంబు కనుజలంగు
విరహమందగు స్వేదవితతి శ్రమంబగు
దగుబుద్ధి దేహ భేదంబులనది
మదనాహులనుదీన మతి వేదదస్యంబు
జాడ్య మేమియు జేయజాలకునికి

గీ. శక్తి లేనట్టి బడలికై జెల్లుగాని
త్రాసము తటస్థమూలగ సదపులుభయము.
తనమునోభీష్టతయు తటస్థంబుయగునో
కాదాయనునంశయము శంకగునుసాంబా. 63

తా. స్వచ్ఛమగు రతియందు కోర్కె భిన్నము గాకుండా వెంటనే సహచారులన బుట్టించున్న యవి సంచారంబు లనబడును. యిష్టము లేక యుండుట నిర్వేద మగును విరహాద్యవమగు చేయుట శ్రమమనబడును నది మానసకష్టము దేహకష్టము యని రెండు విధములు. నీచత్వముచేత మదనాదులను వేడుట దైన్యమగును. యోనియు జేయజాలకుండుట జాడ్య మనబడును శక్తిలేని బడలిక గ్లానియగును మలయానిల చంద్రాదులను గన నగు భయము త్రాసమగును. దన మనస్సునకగల కోరిక యగునో కాదో యను సంశయము శంకయనబడును. 63

సీ. మానజ్వాలంబున మనుతను పీడార్తి
  సహవాధ్యాప్తి కోప మరయునోప
మనుగర్వ మొసగు నాహంకారాదనుమనో
  ధతచిత్త వహాన్నత్య తనజలంగు
గలుగు నిష్టాప్తి గములచే నగుమనో
  వేదనా వేశమావే శమగును
మనము గృతార్థత్వ మగుట యేధృతియగు
  పూర్వానుభవజ్ఞప్తి పూర్తిస్మృతి.

గీ. చపలమగు రాగజంబగు చర్యలెప్ప
నుగ్రతగు నెగ్గులగు గోపమున గలంగ
దనమనోభావములయందు దనరురూపు
మరుగు బరచుటయనహిత్థ మగునుసాంబా. 64

తా. మన్మథ జ్వరముచే గలుగు శరీరపీడ ఆర్తియనబడును అపరాధుల యందగు కోపము రోషమగును. యితరులు నాసరిగా రని మదముచే బుట్టిన మనస్సుయొక్క యున్నత్యము గర్వ

మగును. యిష్టాయిష్ట సముదాయములచే గలుగుచున్న మన స్సంతోషాతిశయము ఆవేశమగును మనస్సు కృతకృత్యతను పొందుటగో ధృతియగును. పూర్వానుభవమును జ్ఞాపకము జేసుకొనుట స్మృతియగును అనురాగమువల్ల బుట్టిన చేష్టాసము దాయము చపలమగును యెగ్గుజేయుట చేత గలుగు కోపా తిశయము వుగ్రమగును దన మనో భావంబులయందు దవ్వులు రూపమును మరుగు బరచుట అవహిధమగును. 64

సీ. త్రపమనస్సంశయ తగువిషాదమువివి
ధోపాయభంగమై దోచునుదము
నాసవపానాదులందు నోత్పన్నమా
మానసచలనసంభ్రమ మటండ్రు
సమయాక్షమత లేక సపదిజా గోర్వామి
సౌఘక్యగుణనిర్ణ యంబగుమతి
నగుమాన సోన్మిల నమునిద్రమూర్చ్ఛమో
హాము మేలుకొనుట బోధగునుముదము

గీ. నిష్టసంప్రాప్తి నలనగు నీప్సితంబు
జేయదగుగార్యములయందు జేయుగాల
యాపనాలస్యమగు నిద్రయనగసుప్తి
యధికసందేహము వితర్కమగునుసాంబా. 65

తా. మనస్సంశయమున నగుదుఃఖము త్రపయనంబడును. వివిధము లగు వుపాయ భంగము గలుగునది మద మనంబడును మద్య పానమునందు బుట్టిన మనస్సుమోక్క అస్థిరము సంభ్రమ మనంబడును సమయమునకు దగుశాంతి లేక నాలస్యమును నోర్వజాలక యుండుట జొచ్చుక్య మనబడును అర్థనిర్ణయ

ము మఱియనబడును మనోన్మీలనము నిద్రయనబడును మూర్ఛ
మోహమనబడును మేలు కోనుట బోధయగును యిష్టసంప్రా
ప్తిచే గలుగు గోర్కెయే ముదమనంబడును. జేయదగు గార్య
ములయందు జేయుగాల యాపనము ఆలస్యమగును నిద్రయే
సుప్తియగును అధికమగు సందేహము వితర్కంబగును. 65

సీ. బహునాధికత నోర్వబడకుంట సూయగు
గార్యానుగత మతిగడగు ధ్యాస
సచరాచరజ్ఞాన సమితి సూన్యము భ్రమ
కామవికారాధికమపస్మృతి
యింన్నియు నొకచోట నెన్నడుగలుగవు
రసగుణాంచితముగా రమ్యమగును
సలరసాభిజ్ఞాన మనదగుభావంబు
హావముసున్యూనమూహాస్ఫుటనము.

గీ. భావప్రకటనమున హేలభాగువిూరు
ప్రియునిజూచిన స్త్రీలకు ప్రీతిచేత
లాలితంబగు చేష్టవిలాసమగును
దను ప్రకాశతమాధుర్యత యగుసాంబ 66

తా. అన్యుల యతిశయమును జూచి సహింపకుండుట అసూయ
యగును. కార్యానుగతమగు బుద్ధి ధ్యాసయగును. చేతనా
చేతన జ్ఞాన సూన్యము భ్రమయగును మదన వికారాతిశయము.
అపస్మృతి యగును యీపైని వ్రాసిన సంచారీ భావంబులన్ని
యు నొకచోట నెన్నడు గలుగనేరవు రసగుణానుసరణులుగా
ప్రకాశించును యీపై రసములు దెలుసుకొను యోగ్యతయే
భావమన బడును కొద్దిభావస్ఫుటనము హావమగును భావము

రి యొక్క ప్రకాశత్వముచేత హేలయగును ప్రియులగను గోను
స్త్రీలకు ప్రీతిచేత ప్రకాశ మానంబగు చేష్టయే విలాసంబ
గును శరీర ప్రకాశ మానము మాధుర్య మనబడును. 66

సీ. గుణశీలములు చాటకునికి ధైర్యంబగు
మతిచంచలము విభ్రమ మనబడును
బతికిష్టముగ దాను బ్రబలుట యేలీల
కిలికించితము నుల్కి కినిశిరోష
సంతోషబహుటయు స్వరగతి బాష్పంబుల
నింపుటగ వెలయించు చేష్ట
దనయిష్టమును కథాతతులతో దెలుపగ
మొట్టాయితము మోహమొలుక నట్లు

గీ. సోయగపు మేని విన్యాసమందరంబు
లలితము భూషణము లల్పమైనగాని
దను ప్రకాశత విచ్ఛిత్తి ధవుని కథల
యందు నిరసన బిబ్బోకమనిరి సాంబా. 67

తా. గుణశీలములు చాటకయుండుట ధైర్యంబగును. మనస్సు స్థిరము
లేకయుండుట విభ్రమమగును ప్రియుని యిష్టముగా ప్రకాశిం
చుట లీలయగును నులికిపడి సంతోషాను సరములచే బాష్పములు
నింపుట మొదలగు చేష్టలు కిలికించితమగును దన యభిప్రా
యము కథలు మొదలగు వాటిచే దెలుపుట మొట్టాయిత
మగును మోహమొలుకునట్లు సుందరమగు శరీర విన్యాసము
సుందర మగును ఆభరణము లల్పము లైనను దను ప్రకాశిం
చుట విచ్ఛిత్తియగును. దనబతియొక్క కథలయందు నిరస
నము బిబ్బోక మగును. 67

సీ. తనదు నంగీకార తనుచేష్టతోనూర
కుండు క్రియతో నూలుకోన విహృతము
తన మౌగ్ధ్యతనము చే తగుభీతిచకితము
హసితము మోదార్హమైననవ్వు
దనుమననముచేత దంతక్షతాదుల
గురు తెరుంగక యుంటకుట్టమితము
ప్రియు విషయంబగు ప్రేమమోహాదుల
చపలతకుతుకమై చెల్లుచుండు
గీ. ప్రీతితో జూచునది నేత్రప్రీతియగును
సంఘటనగార్చ్య యగుదుఃఖ సమితిచింత
యేకనిష్ఠత ధ్యానము హింసస్మృతి
పతిసుగుణ కీర్తనము ప్రలాపంబు సాంశా 68

తా. దనయిష్టమును దెలుపదగు సమయమున దెలుపక యూరకుని క్రియతో దెలుపుట విహృతము యగును తన ముగ్ధతనము చేత నగు భయము చకితమగును దన సంతోషమునకు దగిన నవ్వు హసిత మగును దనశరీరము మోహమున లియ్యమగుట చేత దంతక్షతాదులను గు రెరుంగక యుండుట కుట్టమితమగును ప్రియుని యందగు ప్రేమ మోహాదుల చపలత్వము కుతుకమగుబడును.

—*ద్వాదశావస్థలు*—

ప్రీతితో జూచిన నది చక్షుప్రీతియగును సంఘటన విషయమగు విచారము చింతయగును యేకనిష్ఠాయుతంబగు విచారము సంస్మృతియగును ప్రియుని గుణములు గొనియాడుట ప్రలాపంబనబడును. 68

సీ. దవ్వులు మోహంబున దనకిత రేభలో
కలలేమి యరతితాపముఁ దపింప
యరయ లజ్జాత్యాగ మగుశిగ్గు లేకుంట
దనకు దాజనగను దగుగమనము
మైనెరుగమి మూర్ఛమనగుఘనస్యత్వంబు
బతిలాభమున బ్రాప్తమైన దృష్టి
విలసిల్లు సంభోగ విప్రలంభము నల
శృంగారములు రెండు చెలువమొప్ప
గీ. సందుబాహ్యాంత రంబులనఁగనొప్పు
రతులు బాహ్యంబు లగు నఖరదక్షతములు
నగును సౌశీతిబంధంబు లంతరము
విప్రలంభంబు ద్వివిధమై వెలయు సాంబా. 69

తా. దవ్వులువడు మోహముచేత దనకు నితరమగు గోర్కె లేక యుండుట అరతి యగును తదేక ధ్యానమున తపించుట తాప బగును శిగ్గు లేకుండుట లజ్జాత్యాగ మగును దనకు దానేజనగ మన మగును శరీరమును గుర్తెరుంగక యుండుట మూర్ఛయగును ప్రియునిలాభము వల్ల గలుగు దృష్టిఘనస్యత యగును. శృంగారము రెండు విధములుగా నుండును 1 సంభోగ శృంగారము 2 విప్రలంభ శృంగారము వానియందు రతులు రెండువిధంబులు 1 అంతరరతులు 2 బాహ్యరతులు 1 సౌశీతి బంధంబులు అంతరరతులు 2 దంతనఖ క్షతాదులు బాహ్యరతులు మరియు విప్రలంభ శృంగారము మూడువిధములుగా నుండును. 69

సీ. సంగమాత్ప్రాగ్వి లాసంబభిలాషంబు
కలశియున్నాయుట కగువిరహము

బతివియోగంబున బరగు బ్రవాసంబు
మానంబు ద్వివిధమై మహిజలంగు
బ్రణయమానంబన బ్రబలును బతిపైని
బరహేతుకోపమై బరగునేని
పరసతీహేతులై పగగడి రోషమీ
ర్ష్యామానమందురు సారవిదులు
గీ. నిదియు మరి బురుషులయందు నెన్నరాదు
నట్లు వెన్నరసాభాస మనగనొప్పు
బరగు శృంగార విప్రలంభంబునందు
భేదమితరములన గనుపించుసాంబా 70

తా. సంగమమునకు పూర్వమందు గలుగు విలాసము అభిలాష శృంగారమగును కలశి నెడబాయు నెడల విరహ విప్రలంభ శృంగార మగును. బ్రియుల దేశాంతర వియోగము ప్రవాస విప్రలంభ శృంగార మగును. మానము రెండువిధములైయుండును 1 బతిపైని నితరహేతుక మగు గోపము బ్రణయ మానం బగును బరసతీ హేతుక మగు గోపముయీర్ష్యామానంబగును సీ ఈర్ష్యామానము బురుషులయందు నెన్నబడదు. అటుల నెన్నరసాభాసమగును. యితరమగు భేదములు శృంగార విప్రలంభంబునందు నెజెందును. 70

—*రసాభాసలు*—

సీ. అరయ స్త్రీ బురుషుల యందొక్కరికి బ్రీతి
గలుగుటసీచ సంగ మనుతియును
నొక స్త్రీ కనేకుల నోనర గూడెడు గోక్క
నేక కాలంబున నెగడుటయును

పురుషులకును నల్గు పాపగుటయును నీచ
కును నుత్తముడు నుత్తమునకు నీచ
రతివర్ణనము వయోరమణికి ముసలియు
ముదుసలికిని యుక్తము డిత ఘటన
గీ. రూపసౌందర్య పతికికు రూపిరతియు
అంగహైకల్యునకు యువ్వనాంగియుతియు
పశుపిహాందాదిరతులను బలుకుటయును
నివిన సాభాస లనగను నెగడుసాంబా. 71

తా. స్త్రీపురుషు లిరువురియందు నొకరికి మాత్రమె ప్రీతిగలిగి యుండుటయును నొక స్త్రీకి అనేకపురుషుల గూడు గోర్క నేక కాలంబున గలుగుటయును పురుషునకును నాకీతయే సంభవముగుటయును నీచనాయికకు నుత్తమ నాయకు నిరతియును నుత్తమునకు నీచరతియును యువ్వన స్త్రీకి వృద్ధునును వృద్ధునకు యవ్వనియును రూపవతికి కురూపియును కురూపికి రూపవతియును అంగహైకల్యునకు యువ్వనియు నొనగూడుట యును పశుపిహంగాదుల రతులు బలుకుటయును రసాభాసలగును.

సీ. ఉరువడియొక భావ ముదయమైగనుపట్ట
భావోదయంబన బరగుచుండు
భావమునశమింప భావశాంతియునగు
భావసంధియు రెంట భ్రాంతిగొంట
భావశబల మొప్ప బహునేకములుగా
బొడమి శమింపందె బూనుకొనుట
భావరసాదుల భాసురత్వంబులు
భావనియ్యుల కృపన్బడయనలయు.

గీ. భావశాస్త్రార్థ గతములై బరగువీని
బాలులకు బోధనార్థమై బలుకబడియె
దోషములు గల్గినను బారదోలి దీని
జేకొని కటాక్షమున బ్రోవజెల్లు సాంబ 72

తా॥ ముందుగా నొక భావము స్ఫుటముగా గనుపించిన నది భావోదయమనంబడును నా భావము శాంతించిన నది భావశాంతియనబడును. అందు రెండు భావములు స్ఫుటతరముగాక భ్రాంతిని గలుగజేసిన నది భావసంధియగును. అందు అనేక భావములు బుట్టుచు శాంతించుచూ నుండిన నది భావశబలతయనబడును. భావర సాదుల యొక్క ప్రకాశమును భావజ్ఞులయొక్క దయచేత బొందవలయును. భావశాస్త్రము నందు గలుగు యీ విషయములను బాలులకు బోధనార్థముగా సంగ్రహించి వ్రాయబడెను. దీని యందు దోషములు గలిగియున్నను నా దోషములు బరిహరించి రక్షింపవలయును. 72

ఇది శ్రీభారద్వాజసగోత్ర పవిత్ర వేదులజ్ఞేశ్వర
తనూభవ సీతారామశాస్త్రి ప్రణీతంబగు
భరతశాస్త్ర సంగ్రహంబునందు
రస ప్రకరణము
సంపూర్ణము.

రాగప్రకరణము.

సీ. అరయసర్వేశునందగు భూతచయము సం
దాత్మమానసవాయులనవరతము
గారణంబగుచును గడగు నాదము బ్రహ్మ
గ్రంథిస్థితంబుగా గలయ బొరి
తగ నాభిహృత్కంఠ పతులందు గ్రమముగా
మంద్రమధ్యమతారమనగ బరగు
నదివర్ణధ్వన్యాదులని రెండువిధములో
వాక్యరూపములెల్ల వర్ణమయము
గీ. వేణువీణాదులను ధ్వనింపలయుచుండు
చెలసధృవముల నస్వీణ చెన్ను మీరు
నందుద్వావింశ శ్రుతులనునగు ధ్రువంబు
చెలసముగ షోడశ శ్రుతులెల్లు సాంబ॥ 73॥

తా॥ సర్వేశ్వరుండగు భగవంతునియందు గలుగు పృథివ్యప్తేజోవాయురాకాశంబులను పంచభూత సముదాయంబునందు ఆత్మమనోవాయువులు ముఖ్యకారణంబుగా ప్రకాశించు నాదము బ్రహ్మగ్రంథినుంచి విస్తరిల్లి నాభియందు మంద్రమనియు, హృదయమునందు మధ్యమమనియు, కంఠమునందు తారకమని బ్రకాశించును. ఆనాదము వర్ణాత్మకమనియు, ధ్వన్యాత్మకమనియు రెండువిధంబులు. అందు వేదవేదాంగములు వర్ణాత్మకంబులు

వేణువీణాదులు ధ్వన్యాత్మకంబులు ధ్వనిప్రధానమగు వీణయు చెలనము, ధృవములని రెండువిధంబులు అందుపదహారుశ్రృతులు గలది చలనమనియు, యిరువదిరెండు శ్రృతులుగలది ధృవమని యు చెప్పబడును. 73

సీ॥ దేవయోనులయందు దేజరిల్లుధృవంబు
చెలనముమానవ చెయముకగును
షడ్యమంబొకటందు సంమ్మదంబగుశుద్ధ
శ్రృతిచతుశ్రృతియు షట్శృతులరిషభ
ము-డుకీతలనంగ మొనయుంగాంధారంబు
నగుశుద్ధ సాధారణాంతరగముల
మరిశుద్ధమని ప్రతి మధ్యమంబని రెండు
పంచమంబొకటందు బరిఢవిల్లు

గీ. దైవతంబును రిషమట్లుదనరుచుండు
శుద్ధకైశికి కాకలిసొబగుచెంది
నిలనిషాదంబు లిట్టుమూడునింపుగాంచు
నివియు పదియారు శ్రృతులననెగడుసాంబా॥ 73

తా॥ దేవయోని సంభూతులగు గంధర్వయక్షశిద్ధాదులు చేయుగాన ము ధృవమను వీణననుసరించియుండును. మానవులుజేయుగాన ము చెలనమను వీణననుసరించి యుండును. దానియందు షడ్య మంబొకటియును రిషభములు మూడును, గాంధారములు మూ డును, మధ్యమములు రెండును, పంచమంబొకటియును దైవత ములుమూడును, నిషాదములుమూడును వెరశి పదహారుశ్రృతు లగును. వైనము1 షడ్యమము 2శుద్ధరిషభము 3 చతుశ్రృతిరిషభ ము4 షట్శృతిరిషభము 5శుద్ధగాంధారము6 సాధారణగాంధార

ము 7 అంతరగాంధారము 8 శుద్ధమధ్యమము 9 ప్రతిమధ్యమ
ము 10 పంచమము 11 శుద్ధదైవతము 12 చతుశ్శ్రుతిదైవతము
13 షట్శ్రుతిదైవతము 14 శుద్ధనిషాదము 15 కైశికినిషాదము
16 కాకలినిషాదము యీరీతిగాపదహారు శ్రుతులు గలిగి
యుండును. 74

సీ. తగషడ్జరిషభ గాంధారమధ్యమపంచ
మము దైవత నిషాదము నేడుస్వరము
లారోహణావరోహణముల ద్వివిధంబు
నవియాఱువిధములు నగునుమఱియు
సనుషాడవౌడవస్వరతుదల్సామిక
గాథకార్చికమన గడగు సతము
వొక్కొక్కస్వరమందు వొడలిన నవిరాగ
ప్రస్తారపంక్తులెప్పిబలుచుండు

గీ. పోల్పసమగతి స్వరములపూర్ణమైన
మేళనసరాగములయందు మెరయుచుండు
శుద్ధప్రతిమధ్యమములచేసొంపుమీఱి
నవియు డెబ్బదిరెండుగా నగునుసాంబ॥ 75

తా॥ షడ్జమము రిషభము గాంధారము మధ్యమము పంచమము దై
వతము నిషాదము అనుసప్తస్వరములు ఆరోహణము ఆవరోహ
ణములను రెండు భేదములు చెందును అవియు యారున్నూ నారువిధంబుల
గును అందుసమమనసంపూర్ణముగానుండును షాడవము ఆరుస్వ
రములుగలది ఔడవము అయిదుస్వరములుగలది స్వరాంత్యంనా
లుగుస్వరములుగలది సామికము మూడుస్వరములుగలది గాథిక
ము రెండుస్వరములుగలది ఆర్చికము ఒకస్వరముగలదియగును యిట్లు

సప్తస్వరములందు ఆరోహణమునగాని అవరోహణమునగానినొ
క్కొక్కస్వరమువంతున తగ్గుచూరాగా పైనామములను పొంది
రాగప్రస్తారపంక్తులగునుసమగతిగలస్వరములతో నారోహణావరో
హణములయందు శృతిభేదములు గలిగినను సంపూర్ణములగునవి
రాగములకు మేళకర్తలనంబడును అట్టిమేళకర్తలు శుద్ధమధ్యమ
ప్రతిమధ్యమభేదములచే డెబ్బదిరెండు భేదంబులుగలవు 75

సీ. రసరూపసంఖ్యలరాజిల్లుగుణయుక్త
నామంబులందునున్న తివహించు
సంకంబులకుసంజ్ఞలగునుహల్లులయందు
కాదిగానవసంఖ్యకముకవర్గ
టాదిగాతొమ్మిదట్లగుటవర్గంబన
యాద్యష్టకంబనియనిరిబుధులు
పాదిపంచకమనంబడునకంబులకెల్ల
వానుదిగ్గమనంబునప్పనొప్పు

గీ. రాగతాళాదినామములరసిసంఖ్య
గనగుణాదికములగుట్టులరయనలయు
నవియునగుసగబెంచినసగునసంత
రాగములువానికగుబాహ్యరసముసాంభా

తా॥ పైమేళకర్తలకు రసమునుసంఖ్యను గుణమును దెలుపునట్లి పేరు
లు వెనుకటిగ్రంథకర్తలు బెట్టియుండిరి. నవి దెలియుటకుగాను
హల్లులయందు గలుగుసంజ్ఞలు కవర్ణము మొదలు తొమ్మిది
వరకు కవర్గమనియు, టవర్ణము మొదలు తొమ్మిదివరకు టవర్గ
మనియు, యవర్ణము మొదలు యెనిమిదివరకు యవర్గమనియు
పవర్ణము మొదలు అయిదువరకు పవర్గమనియు శేషములుబిందు

వులుగాను అంకసంజ్ఞలగును యడమవై పునకు జెంపవలయును వు దాహరణము మాయామాళవగౌళయనునప్పుడు మ అయిదు య వకటి 15యిదిపది హేనో మేళకర్త యని తెలియును చిన్మయాకార ముగలదియు సత్యమగు శాంతరసముగలదియు నగును కనకాంగి యనునపుడు వకటో మేళకర్తయనియును శృంగారరసముగలది యు తేజోరూపముగలదియుయని తెలియును యీరీతిగా అన్ని మేళకర్తలయందు గ్రహింపవలయును అందు నొక్కొక్క మేళకర్త నుబ్రస్థరించిన అనేకరాగములుబుట్టును వాటికిబూర్వ రసమే ప్రధానమైయుండును 76

స్వరప్రస్తారము.

సీ. స్వరములప్రస్తారసము దయంబెట్లన్న
నొకటిరెండును మూడునొనరనాలు
గాదియౌకానంకముల్గలపంక్తియందగు
సరిగమ పదనిస సంజ్ఞచెందు
నవియుసస్ఖలితమై సమరురీతెట్లన్న
కడపలియంకముల్క్రమ్మరించి
సంతతన్నికటంబునను క్రిమక్రిముగా
పంక్తిభేదంబులు బరగకుండ

గీ. వినిమయింపంగ భేదముల్విస్తరిల్లు
యవిపరస్పరగుణములై యానుసంఖ్య
రాగబ్రిస్థార విధులందు రమ్యమగుచు
నిఖలలోకప్రకాశమైనెగడుసాంబా॥ 77

తా॥స్వరప్రస్తారభేదంబెట్లన 1-2-3-4-5-6-7-8-యిట్లు ప్రస్తరింపదగుపంక్తియందుగల సరిగమ పదనిస యనువాటికి గుర్తులుగానుంచుకొని ముందుగా చివరనుండు యేకదశస్థానములు మార్చి తరువాత దశశతస్థానములను వరుసగా మార్చుచురాగా పునరుక్తంబులురాకుండా నందుగల భేదంబు లేర్పడును పైయంకంబులపరస్పరము గుణించిన నందుగలభేదంబులు దెలియును.

ఉదాహరణము:— స రి గ మ యనునాలుగుస్వరములు ప్రస్తరించిన యన్ని భేదంబులేర్పడును సవిధమెట్లుండుననిన పైస్వరంబులపైనిగ్రమముంగా -1-2-3-4 గుర్తులునుంచుకొని సహస్రస్థానమందున్న నొకటిని శతస్థానమందున్న రెండుచేగుణించిన రెండు వచ్చునుదానిని దశస్థానమందువున్న మూడుచే గుణించిన ఆరు వచ్చును. దానిని యేకస్థానమందువున్న నాలుగుచే గుణించిన యిరువైనాలుగు వచ్చును గనుక యిరువదినాలుగు భేదములు నేర్పడునని తెలియును 77

రుజువు	సంఖ్య.	స్వరము.	సంజ్ఞ.
స-ప్రస్తరించిన భేదం 1 యగును	1	స	1
సరి-ప్రస్తరించిన భేదం 2 యగును	2	సరి	1-2
సరిగ-ప్రస్తరించిన భేదం 6 యగును	2	రిస	2-1
సరిగమ-ప్రస్తారంభేదం 24 యగును	3	సరిగ	1-2-3
సరిగమప- ,, భేదం 120 యగును	6	సగరి	1-3-2
సరిగమపధ- ,, భేదం 720 యగును	4	రిగస	2-3-1
సరిగమపధని-,, భేదం 5040 యగును	24	రిసగ	2-1-3

గరిస 3-2-1

గసరి 3-1-2

24 భేదములకు రుజువు

స్వరము-సంజ్ఞాఅంకములు

స రి గ మ	1 2 3 4
స రి మ గ	1 2 4 3
స గ మ రి	1 3 4 2
స గ రి మ	1 3 2 4
స మ రి గ	1 4 2 3
స మ గ రి	1 4 3 2

2 చక్రం

2 1 3 4	రి స గ మ
2 1 4 3	రి స మ గ
2 3 4 1	రి గ మ స
2 3 1 4	రి గ స మ
2 4 1 3	రి మ స గ
2 4 3 1	రి మ గ స

3 చక్ర.

3 1 4 2	గ స మ రి
3 1 2 4	గ స రి మ
3 4 2 1	గ మ రి స
3 4 1 2	గ మ స రి
3 2 4 1	గ రి మ స
3 2 1 4	గ రి స మ

4 చక్రం

4 1 3 2	మ స గ రి
4 1 2 3	మ స రి గ
4 2 1 3	మ రి స గ
4 2 3 1	మ రి గ స
4 3 1 2	మ గ స రి
4 3 2 1	మ గ రి స

యీరీతిగా ఆరోహణావరోహణముల ప్రస్తరింప నొక్కొక్క మేళకర్తయందు షాడవాది భేదములుగల 10080 రాగములు బుట్టును గ్రంథవిస్తారభీతిచే ముగింపబడెను. యీక్రింది మెుగువులను జూచినవిశదమగును.

స్వరము	ఖండము	స	రి	గ	మ	ప	ధ	ని	ఉద్దిష్టము.
స	1	1							1
రి	2	2	1						3
గ	4	5	2	1					8
మ	8	12	5	2	1				20
ప	16	28	12	5	2	1			48
ధ	32	64	28	12	5	2	1		112
ని	44	144	64	28	12	5	2	1	256
స ని	127	320	144	64	28	12	5	2	575

ప్రస్తారమునందు షడ్యాదిస్వరసంఖ్యలను దెలుపు పృథ్వీమేరువు.

స్వరప్రస్తారపధకము

స	రి	గ	మ	ప	ధ	ని	సని	స్వరశ్రేఢి
1	2	4	8	16	32	64	127	సంఖ్య
1	2	5	12	28	67	144	320	పాతాళము
1	3	8	20	48	112	256	575	మహాపాతాళం

షడ్యమెరువు.

										రిని	
									సని	1	ష9
								ని	1	0	8ష
							ధ	1	0	8	ష7
						ప	1	0	7	7	ష6
					మ	1	0	6	6	27	ష5
				గ	1	0	5	5	20	35	ష4
			రి	1	0	4	4	14	24	54	ష3
		స	1	0	3	3	9	15	31	57	ష2
	0	1	0	2	2	5	8	15	26	44	ష1
1	1	0	1	1	2	3	5	8	12	20	హీనం

రిషభ మేరువు సనిరిని

						ధ	ని	1	5	రి4
				మ	ప	1	4	10	24	రి3
		రి	గ	1	3	6	13	30	66	రి2
0	స	1	2	3	6	13	26	50	96	రి1
1	1	1	2	4	7	12	21	36	62	హీనం

గాంధార మెరువు.

									గస	
						ధ	ని	సని	1	3గా
			గ	మ	ప	1	3	9	22	2గా
	స	రి	1	2	5	10	22	46	92	1గా
1	1	2	3	6	11	21	93	72	13.	1హీన

మధ్యమ మెరువు.

								సని	రిని	
				మ	ప	ధ	ని	1	3	మ2
0	స	రి	గ	1	2	5	12	26	58	మ1
1	1	2	4	7	14	27	52	100	192	హీనం

పంచమ మేరువు.

				ప	ధ	ని	సని	రని		
	స	రి	గ	మ	1	2	5	12	28	1 ప
1	1	2	4	8	15	30	59	115	225	ప హీ

ధైవత మెరువు.

						ధ	ని	సని	నిరి	
	స	రి	గ	మ	ప	1	2	5	12	ధ 1
1	1	2	4	8	16	31	62	122	241	ధ హీ

నిషాదమేరువు

							ని	స	రిని	
	స	రి	గ	మ	ప	ద	1	2	5	ని 1
1	1	2	4	8	16	32	63	125	248	హీనం

ఖండప్రస్తార పథకము.

స	సరి	సరిగ	సరిగమ	సరిగమప
1	2	6	24	120

దీనినైనను పైనప్రస్తరింబడియున్నది

సీ. పూర్ధ్వాభిముఖముగా నుంచితొమ్మిది రేఖ
లనునడ్డుగాసన్ని సమర జేర్చ
నరుసదినాలుగు నగుకోష్ఠములయందు
నాగ్నేయదిశగడి నాది జేసి
రిషములుగాంధార రీతులెరింగియు
వాటిక్రిందను సమవరసలందు
శుచిరిషములు మూడుసోభిల్లగానుంచి
దుగచతుశ్శృతుల నందునడి జేర్చి

గీ॥ నొకటిషట్స్రుతి యుతముగానొప్పనిల్పి
దగుక్రమంబున విమలసాధార ణాంత
రమునుసాధారణము నాంతరంబుల నేటి
నారుగాంధారములు గూర్పనగునుసాంబ॥ 78

తా. పూర్వ పడమరలకు తొంమ్మిది రేఖలును, ఉత్తర దక్షిణముల
కు తొంమ్మిది రేఖలును, వ్రాసినయందు అరువది నాలుగు గళ్ళు
యేర్పడును. నందు ఆగ్నేయదిశ మొదలు రెండుగళ్ళయందు రిష
భ గాంధారములు గుర్తులుగా వ్రాసి వాటిక్రింద వరుసగా మూ
డుగళ్ళయందు శుధరిషభములు. తరువాత రెండు చతుశ్శృతిరిష
ములు తరువాత నొకటి షట్స్రుతి రిషభమును వ్రాయవలయును
తరువాత నారీతిగానే వకటి శుధగాంధారంబును. రెండు సాధా
రణ గాంధారంబును. మూడు అంతరగాంధారంబును నాలుగు
సాధారణగాంధారము అయిదు అంతరగాంధారము ఆరు అంత
రగాంధారము వరుసగా నొకదాని క్రింద నొకటిగా వ్రాయవల
యును,,

సీ. వాయువ్యదిశనుదై. వతనిషాదంబులు.
గురుతు లౌనటులను గుదురు బరచి
వరుసగా విమలదైవతములు మూడింట
దగచతుశ్శ్రుతిదైవతములు రెంట
నొకటారు శ్రుతులంతో నొనరుదైవత మొంట
కడుశుద్ధకైశికి కాకలియును
కైశికి కాకలి కాకలి శ్రుతులనం
బడునిషాదంబులు బరగగూర్చి,

గీ. వక్కటాదిగ ముప్పదా రొక్కటొకటి
నేపనుగు కోష్టములయందు జేర్చిచూడ
మేళకర్తలశ్రుతి చయమెరుగవచ్చు
నట్లుప్రతిమధ్యమమునందు నగునుసాంబా॥ 79

తా. పైరీతిగా వాయువ్యమూల రెండుగళ్ళయందు సరిగాదైవత ని
షాదములు గురుతులుజేసి వాటికి యెషమనైపు వరుసగా మూ
డుశుద్ధదైవతములు రెండు చతుశ్శ్రుతిదైవతములు నొకటి షట్శ్రు
దైవతంబును జేర్చవలయును. అందుక్రింద నొకటి శుద్ధనిషాదము
రెండు కైశికీనిషాదము. మూడు కాకలినిషాదము నాలుగు కై
శికి నిషాదము అయిదు కాకలినిషాదము ఆరు కాకలినిషాదము
యిట్లు జేర్చిచూచిన శుద్ధమధ్యమరాగములు 36 ప్రతిమధ్యరాగ
ములు 36 వెరశి 72 మేళకర్తలశ్రుతి భేదంబులు బాగుగ
దెలియును. 79

ధైను మెరువు.

మేళకర్తలకృతులుదెలుపును						రి	గా
1	2	3	4	5	6	శు	శు
7	8	9	10	11	12	శు	సా
13	14	15	16	17	18	శు	అం
19	20	21	22	23	24	చ	సా
25	26	27	28	29	30	చ	అం
31	32	33	34	35	36	ష	అం

దైవ	శు	శు	శు	చ	చ	ష
నిషా	శు	కై	కా	కై	కా	కా

సీ. కనకాంగి రత్నాంగిగానమూర్తి యువ
స్పతిమానవతితాన పాలనాంగి
సేనాధిపతియును చెలగుహనుమత్తోడి
ధేనుకనాట కాధేయప్రియము
కోకిలప్రియసుమ కోమలరూపిణి
గాయకప్రియసుర కాంతభూష
మంజులతరమాయ మాళవగౌళయు
చక్రవాకముసూర్యచారుకాంతి।
గీ. హాటకాంబరి ఝంకార హానముమిగుల
వంద్యనటభైరవము కీరవాణియుఘన
ఖరహరిప్రియయును గౌరికామదంబు
వరుణసంమోదినియనంగవరలుసాంబా॥

తా. ఈమేళకర్తలనామంబులు కొన్నిగ్రంథములయందు భేదంబుగా నున్నవి. అభిప్రాయంబు మాత్రము నొకటిగానే నుండును. 1కనకాంగి 2రత్నాంగి 3గానమూర్తి 4 వనస్పతి 5 మానవతి 6 తానరూపిణి 7సేనాపతి 8 హనుమత్తోడి 9 ధేనుక 10 నాటకప్రియ 11కోకిలప్రియ 12రూపావతి 13 గాయకప్రియ 14వకుళాభరణము 15 మాయామాళవగౌళ 16 చక్రవాకము 17సూర్యకాంతి 18హాటకాంబరి 19ఝంకారధ్వని 20నటభైరవి 21కీరవాణి 22ఖరహరప్రియ 23గౌరీమనోహరి 24 వరుణప్రియ॥

సీ. శృంగార రసనసంచిత మారరంజని
చారుసంగళమాళి చారుకేశి
సాంద్రరసానంగి సరసాంగియును హరి
కాంభోజి ధీరశంకర కరమణి
యానగానందిని యాగప్రియము రాగ
వర్ధని గాంగేయ స్వరవిభూష
వాగధీశ్వరి శూలినరచలనాటల
యందుశుద్ధంపు మధ్యమము పైన

గీ. చక్రమునజూచి స్వరశ్రుతిసరణులరశి
గానలేత్తలు సభలందుగడగి బాడ
నరయుసుఖసంపదల చందనగునటంచు
ధాతనారదునకు దెల్పె దయనుసాంబా 81

తా. 25 మారరంజని 26 చారుకేశి 27 సరసాంగి 28 హరికాంభోజి 29 ధీరశంకరాభరణం 30 నగానందిని 31 యాగప్రియ 32రాగవర్ధని 33 గాంగేయభూషిణి 34 వాగధీశ్వరి 35శూలిని 36 చలనాటయీయము పైని ఆరురాగములయందు శుద్ధమధ్యమ

ము యితరశ్రుతులుపై చక్రములో దెలియును వానినెఱిగి గానవే
త్తలు సభలయందు గానము చేయ సకలసంపదలను బొందుదు
రనినారదునకు బ్రహ్మ దెలిపెను. 82

సీ. ప్రథమాదిగానందు ప్రతిమధ్యమము జేర్ప
ముప్పదారగు రాగములు జనించు
నందుసాళగ జలార్ణవము ఝల్లవరాళి
నవనీతమును పావనయు రఘుప్రియ
బహుళగవాంభోజి భవప్రియ శుభపంతు
షడ్విధమార్గిణి స్వర్ణదేహ
లదిదివ్యమణి ధవళాంబరి నామనా
రాయణి కామవర్ధనయు రామ
గీ. శ్లాఘ్యగమనశ్రమ మునువి శ్వాంబరంబు
శ్యామలాంగియు షణ్ముఖశాసినియును
శింహ్వామధ్యమమును స్వర్ణశ్రీవసంత
ధర్మవతినీతి మతియన దనర్చుసాంబా॥ 82॥

తా. ప్రతిమధ్యమరాగ మేళకర్తలు 37 సాళగ 38 జలార్ణవము 39 ఝల్లవరాళి 40 నవనీతము 41 పావని 42 రఘుప్రియ 43 గవాంభోజి 44 భవప్రియ 45 శుభపంతువరాళి 46 షడ్విధమార్గిణి 47 సువర్ణాంగి 48 దివ్యమణి 49 ధవళాంబరి 50 నామనారాయణి 51 కామవర్ధని 52 రామప్రియ 53 గమనశ్రమ 54 విశ్వాంబరి 55 శ్యామలాంగి 56 షణ్ముఖప్రియ 57 శింహేంద్రమధ్యమం 58 హేమవసంత 59 ధర్మావతి 60 నీతిమతి॥ 83॥

సీ॥ కాంతామణియుశివ కామవృషామోది
వరకల్పలతికాంగి వాక్పతియును

మేచక కళ్యాణిమెఱయుచింతామణి
సుచరిత్రి జ్యోతిస్సుశోభనాంగి
నగధాతువర్ధనినాశికాభరణంబు
కోసలమును రశికులవినోది
యనెడిడెబ్బదిరెండు యగుమేళకర్తలు
నవరసంబులను జెన్నలరుచుండు

గీ. యందుఁబొల్చి యనేకములైనగాని
బాలబోధార్థముగ గొన్ని బలుకఁబూసి
నవియు లక్షణ లక్ష్యంబులలరు నట్లు
జెప్పెదను జిత్తమున జేర్పఁ జెల్లుసాంబ॥ 84

తా. 61 కాంతామణి 62 వృషభప్రియ 63 లతాంగి 64 వాచస్పతి 65 మేచకకళ్యాణి 66 చింతామణి 67 సుచరిత్రం 68 జ్యోతిస్వరూపిణి 69 ధాతువర్ధని 70 నాశికాభరణం 71 కోసలము 72 రశికప్రియ యీడెబ్బదిరెండు మేళకర్తలను వొక్కొక్కదాన్ని పై రీతిగా బ్రస్తరించినయెడల అనేకములగు రాగములు బుట్టును. అయినను బాలులకు బోధకొరకు కొన్ని ముఖ్యములగు జన్య రాగములు లక్ష్యలక్షణములతో నిందు వ్రాయబడుచున్నవి 84

సీ. అరయనిషాదంబు నారోహణను లేక
మవరోహణము పూర్ణమగుచునుండ
కనకాంగియందును కనకాంబరియునగు
కోకిలధ్వానంబు కోసలమున
మాయమాళవియందు మరినటసాగంగ
వరుణప్రియంబున వందినియును

కాంభోజియగుహరి కాంభోజియందును
యాగప్రియమునందుయజ్ఞకాంతి
గీ. దివ్యమణియందు కుంతల దీప్తిగల్గు
శింహ్వారాణ్మధ్యమమునందు సేషరవము
దోచుకరహరిప్రియను ఖద్యోతమణియు
ధర్మవతియందు దామ్యంబు దనరుసాంబా॥ 85

తా. ఆరోహణమునందు నిషాదము లేక అవరోహణమునందు పూర్ణమైయుండిన నదికినకాంగియందు కనకాంబరియగును నదియే కోసలమునందు కోకిలరవంబగును మాయామాళవమునందు నటసారంగయగును నవనీతప్రియయందు నందినియగును హరికాంభోజియందు కాంభోజియగును యాగప్రియయందు యజ్ఞకాంతి దివ్యమణియందు కుంతలదీప్తియగును శింహేంద్రమధ్యమమున సేషనాదమగును ఖరహరప్రియందు ఖద్యోతమణియగును ధర్మావతియందు దామ్యంబగును 85

గలుగదారోహణస్థానధాని మేయుడ
సవరోహణముపూర్ణమునగ నొప్ప
కనకాంగియందునుగలుగుశుద్ధముఖారి
పెనుగురత్నాంగిని ఫేనకాంతి
గానమూర్తి యునందుగలుగునామవరాళి
హాటకాంబరినిశింహ్వాళిమటండ్రు
ఖరహరప్రియయందుగలుగుదర్బారస
నవనీతప్రియ మునందువాణియగును
గీ. మధ్యమనిషాదములువర్జమగుచు రెంట
పరగమాళవియందు భూపాళమగును

సీ. గాంధారనిషధముల్లలు గవారోహణ
నవరోహణము పూర్ణమగుచునుండ
సరసాంగియందును సదమలసురసేన
ఘనశివకాంభోజ ఖరహరందు
యగునుసావేరి మాయామాళవంబున
కోకిలప్రియ ందుకోసలంబు
కాంబోజినదుకుల కాంభోజిజనియించు
గోత్నారిలతికసుగొనబుమీరు

గీ. విమలమేచకకళ్యాణివిఖ్యాత బు
భూపకళ్యాణియనగనుబోలియుండు
బరగునారభిశంకరాభరణమందు
తోడియందున సావేరిదోచుసాంబా 89

తా. ఆరోహణమున గాంధారనిషాదములు లేక అవరోహణము పూర్ణముగానుండిన నది సరసాంగియందు సురసేనయును. ఖరహరప్రియందు శివకాంభోజయును మాయామాళవియందు సావేరియును, కోకిలప్రియందు కోసలమును, కాంభోజియందు యదుకుల కాంభోజియును లతాంగియందు గోత్నారియును. మేచకకళ్యాణియందు భూపకళ్యాణియును, శంకరాభరణమునందు అరభియును, తోడియందు సావేరియునగును. 89.

సీ. ఖరహరప్రియమిత్ర కమలామనోహరి
మరిమనోహరిమిత్ర మానవతికి
తానరూపిణిమిత్ర తనుకీర్తియనజను
చక్రవాకముమిత్ర చంద్రికయగు

కామవర్ధనిమిత్ర కరముపంతువరాళి
వరుణప్రియకు మిత్ర వారుణాంగి
యోగప్రియము మిత్రి యామినీతిలకంబు
రామప్రియకుమిత్రి రమ్యకేళి
గీ. శంకరాభరణమిత్రగు శ్యామలాంగి
కరముకళ్యాణి మిత్రగు కలవరంబు
నాటకును మిత్రిమగు సురానందనాంగి
పావనికిమిత్రి హంసనంబగును సాంబా॥ 90

తా. ఖరహరప్రియకు కమలామనోహరియును, మానవతికి మనోహరియును తానరూపిణికి తనుకీర్తియును, చక్రవాకమునకు చంద్రికయును, కామవర్ధనికి పంతువరాళియును, వరుణప్రియకు వారుణాంగియును, యోగప్రియకు యామినీ తిలకమును, రామప్రియకు రమ్యకేళియును, శంకరాభరణమునకు శ్యామలాంగియును, కళ్యాణికి కలవరంబును, నాటకు సురానందనయును, పావనికి హంసయును మిత్రులనంబగును. 90

సీ. మేళవపూర్ణమై మెరయమిత్రనదగు
షాడవపూర్ణముల్సఖియలగును
ఔడవపూర్ణములౌను దత్సుతులు స్వ
రాంతపూర్ణంబులురమణులగును
సామిరగాధిక సముదయార్చికములు
సేవకజాతిగా చెప్పబడును
పూర్ణషాడవములు పురుషరాగంబులు
పూర్ణడవంబులు పువ్వుబోండ్లు

గీ. పూర్ణాసామికగాధి కంబులుపురుషులు
పూర్ణార్చి కస్వరతుదలోప్పెల్ప స్త్రీలు
జన్యజనకాధి భావముల్జెందిసతము
నవరసంబుల భాశిలు నవియుసాంబా॥ 91

తా. మేళకర్తవలె అరోహణావరోహణములయందు సంపూర్ణము గానుండిన నది ఆయారాగములకు మిత్రియనబడును. ఆరోహణమున షాడవమును అవరోహణమున పూర్ణమును గలవి స్త్రీరాగములు యనబడును. అరోహణమున ఔడవమును అవరోహణమున పూర్ణముసుఅగునవి వాటిపుత్రులనబడును. ఆరోహణమున స్వరాత్యము అవరోహణమున పూర్ణముగలవి వాటికిసతులగును. అవరోహణమున సామికముగాని గాధకముగాని అర్చితముగాని గలిగి అవరోహణము పూర్ణముగా నున్న నవి వాటి సేవకులుగా జెప్పిరి. ఆరోహణము పూర్ణము అవరోహణము షాడము గలవి పురుషరాగములు పూర్ణౌడవములు స్త్రీలు పూర్ణసామికగాధికములు పురుషులు పూర్ణ అర్చిక స్వరాంత్యములు స్త్రీలు యిందుకువ్యతిరేకములు నపుంసరాగములు యివి జన్యజనకాది భావములను పొంది నవరసంబులచేత ప్రకాశింపుచుండును॥ 91

ఇది శ్రీభారద్వాజసగోత్రి పవిత్రి వేదుల యజ్ఞేశ్వరతనూ
భవ సీతారామశాస్త్రివిరచితంబగు
భరతసంగ్రహమునందు
రాగాధ్యాయము
సంపూర్ణము.

—♦—

తాళప్రకరణము.

సీ. ఆనంద తాండవంబాడు సదాశివు
పాదంబునందిల బడినయందె
తకిటత ధరికిట దధిగిణ ఝును ఝెంత
యన యాదితాళంబు యనిరిదాని
కాలమార్గ క్రియాంగ గ్రహప్రస్థార
యతి కళాలయ జాతులనెడిపదియు
తాళంబులకు ప్రాణ తతులనంబడుపద్మ
ప్రతిశతంబందు బరచినూచి
గీ. ముఖత్రుటిత కాలమేలనంబునకు తెల్లు
నపియు నను గణ్యమగుచును నగునుక్షణము
కాష్ట నిముష కళాభాగకములను ధృత
ధృతయులఘు గురు కాలమందెనయు సాంబ 92

తా॥ ఆనందంబుతో ప్రదోష తాండవంబు జేయుచున్న యీశ్వరుని పాదంబునుంచి జారి నేలపైబడిన యందె తకిటత ధరికిట దధిగిణ ఝుణు ఝెంత యని పదహారు శబ్దములుగా బలికెను సధియె కాక పాదంబయ్యెను నదియే తాళమునకు ఆదిగనుక దానిని అది తాళంబనిరి. దానికిదశప్రాణములు గలవు, నవియేవి యనిన 1 కాలము 2 మార్గము 3 క్రియ 4 అంగము 5 గ్రహము 6 ప్రస్తారము 7 యతి 8 కళ 9 లయ 10 జాతి యీపదితాళమునకు దశప్రాణములు, అందు తామర రేకులు, నొకదానిపై నొకటి చొప్పున

నూరు బరచి, సూది మొనతో రంధ్రముగా చేయఁదగు కాలము లవమనంబడును. యెనిమిది లవము లు 1 క్షణము-8-క్షణములు 1 కాష్ట 8 కాష్టలు 1 నిమిషము 8 నిమిషములు 1 కళ 8 కళలు 1 భాగము 8 భాగము లు 1 అనుధృతము 2 అనుదృతములు 1 ధృతము 2 ధృతములు 1 లఘువు 2 లఘువులు 1 గురువు 2 గురువులు 1 కాకపాదము। యీవైనమె కాల మనంబడును ॥ 92॥

సీ. మార్గముల్దక్షిణమన వార్తికముచిత్ర
చిత్రతరతి చిత్ర చిత్రతమము
లష్టకళాక్రియల నిరిదక్షిణమందు
నందరవార్తికంబందు నొప్పు
నటులషణ్మార్గంబులకును నాహ్యాంబగు
మార్గదేశియభేద మమరునుక్రియ
లఘుపంచకముచే చలగును దేశియక్రియ
పదియుమార్గక్రియం బరగుచుండు
గీ. వక్కటాదిగ పదియారు వరకువరుస
నొక్కొకటి వృద్ధిగా బెంప నొప్పుచుండు
నంగభేదాదిసంఖ్యల నంజలంగి
పదియునారు గనంగముల్బరగుసాంబా 93

తా. తాళమునకు మార్గములు ఆరుగలవు యేనిమిదికలలు క్రియగా గలుగునది దక్షిణ మార్గము నాలుగుకలలు క్రియగాగలుగునది వార్తికమార్గము రెండుకలలుక్రియగాగలుగునది చిత్రమార్గము 1 కలక్రియగాగలుగునది చిత్రతరము అందుసగము అతిచిత్రము అందుసగము చిత్రతమము అనిచెప్పబడును క్రియ మార్గక్రియ యనియు దేశియక్రియయనియు రెండువిధములు అయిదులఘువు

లు మార్గక్రియకును పది లఘువులు దేశియక్రియకును గలుగును అందుఅంగములు 16 వకటిమొదలు పదహారువరకు వకటొకటి వృద్ధిగా షోడశాంగములగును వైనం 1 అనుధృత 2 ధృత 3 ధృతవిరామం 4 లఘువు 5 లఘువిరామం 6 లఘుధృత 7 లఘుధృతవిరామం 8 గురువు 9 గురువిరామం 10 గురుధృత 11 గురుధృతవిరామం 12 ప్లుతం 13ప్లుతవిరామం 14 ప్లుతధృత 15 ప్లుతధృతవిరామం 16 కాకపాదం యివియెతాళమునకు అంగ సంజ్ఞలైయుండును 93

సీ గ్రహము ముత్తెరగుల గ్రాలునుసమమతీ
తమునాహతంబన తగుగ్రమమున
తాళాంగసంఖ్యను తగుఁత్రిప్రైనుంచి
న్యూనాంగములమార్చ నుచితమగును
మానసంబునగల మానంబున్యూనాంగ
సమభిన్నమిలను బ్రవ్తారమండ్య
పాతాళమనవ్ట్రి పరిఢవిల్లుచునుండు
సర్వపాతాళంబు సకలమగును
గీ. లఘువుచతురస్రత్రిస్ర ఖండంబులనియు
మిశ్రసంకీర్ణముల నంగమెరయుజాతి
అబ్ధిశిఖిశరశై లగ్రహాదికముల
సంఖ్యగానెన్నుటలు జేల్లుసతమసాంబా 94

తా. గ్రహము మూడువిధంబులు అవియెట్లన గీతతాళములు సమానముగా గ్రహించునపుడు ఆదిసమగ్రహము గీతముకన్నముందు తాళముగ్రహించునపుడు అనాహతగ్రహము గీతముకన్నవెనుక తాళముగ్రహించునపుడు అతీతగ్రహముఅగును ప్రస్తారము తాళ

ముయొక్క అంగమును పైనుంచి దానికన్న తక్కువసంఖ్యగల అంగములుచేమార్చి నసమానముగా తెగుటబ్రస్తారమగును అనగాదేన్ని ప్రస్తరింపవలయునో దాన్ని పైనుంచి దానిక్రింద దానికన్న తక్కువసంఖ్యనుంచి దానికికుడిపైపున మొదటసంఖ్యకు సమానమగు అంగముల నుంచవలయును పునరుక్తులురాకుండునట్లు స్వరప్రస్తారమువలె సరిచూడవలయును, ద్రుతంకింద ధృతమును అనుధృతముక్రింద అనుధృతమును వుంచవలయును॥

1 అనుద్రుత	3 ధృతవిరా	4 లఘుప్రస్తారము
2 ధృతప్రస్తారం	1 2 మప్రస్తారం	22
11	2–1	112
	111	121
		211
		1111

గురుప్రస్తారము

8	1 1 1 4 1
4 4	1 4 2 1
2 2 4	1 2 2 2 1
1 1 2 4	2 1 2 2 1
1 2 1 4	1 1 1 2 2 1
2 1 1 4	4 1 2 1
1 1 1 1 4	2 2 1 2 1
2 4 2	1 1 2 1 2 1
1 1 4 2	1 2 1 1 2 1
4 2 2	2 1 1 1 2 1
2 2 2 2	1 1 1 1 1 2 1

1 1 2 2 2	2 4 1 1
1 2 1 2 2	1 1 4 1 1
2 1 1 2 2	4 2 1 1
1 1 1 1 2 2	2 2 2 1 1
1 4 1 2	1 1 2 2 1 1
1 2 2 1 2	1 2 1 2 1 1
2 1 2 1 2	2 1 1 2 1 1
1 1 1 2 1 2	1 1 1 1 2 1 1
4 1 1 2	1 4 1 1 1
2 2 1 1 2	1 2 2 1 1 1
1 1 2 1 1 2	2 1 2 1 1 1
1 2 1 1 1 2	1 1 1 2 1 1 1
2 1 1 1 1 2	4 1 1 1 1
1 1 1 1 1 1 2	2 2 1 1 1 1
1 2 4 1	1 1 2 1 1 1 1
2 1 4 1	1 2 1 1 1 1 1
2 1 1 1 1 1 1	1 1 1 1 1 1 1 1

యీరీతిగా అన్నియు నూహింపవలెను

యీక్రిందిమెరుపులను జూచినసులభముగా బోధపడును

అందుసేర్పడు మొత్తమునకు పాతాళమనిపేరు అంగములమొత్తమునకు సర్వపాతాళంఅనియును పేరు లఘువుచతురస్రజాతియందు నాలుగు అనుధృతములు గలదిగాను త్రిస్రజాతియందు 3 అనుధృతములు గలదిగాను ఖండజాతియందు 5 అనుధృతములుగలదిగాను మిశ్రజాతి 7 అనుధృతములు గలదిగాను సంకీర్ణజాతి 9 అనుధృతములు గలదిగాను యెన్నవలయును 94

—* మేరువుద్ధారణం *—

సీ. శ్వేచ్ఛాగతంబుగా చెలగుతాళంబున
గలయనుధృతసంఖ్యగలుగునట్లు
పూర్వపశ్చమదిశలొప్పెందు రేఖలనుంచి
సందడ్డముగమరియున్ని జేర్చి
మూలాది నొకకోష్ఠమునుతగ్గుచునురాగ
నంత్యపర్యంతమానట్లునిలిప్పి
నాదికోష్ఠంబులనందొకట్లునునించి
క్రిందిపంక్తుల బేశిక్రియలయందు

గీ. నంత్యపాంత్యష్ట ద్వాదశమ్ములరయ
వర్జమంత్యంబుసమకోష్ఠవరుసలందు
వహ్నివసుభానుకోష్ఠభావప్రనిధిగ
ననలమునిరుద్రసంఖ్యలుసగునుసాంబా 95

తా.తనయిష్టమగు తాళంబునందు యెన్ని అనుధృతము లుండునోన
న్ని పూర్వాభి ముఖములగు రేఖనువ్రాసి మరియు నడ్డంబుగా న
న్ని రేఖలును వ్రాయుచూ వాయవ్యం మూలమొదలుకొని న
గ్ని మూలవరకు నొకొక్క-కోష్టమును తగ్గించుచూ నత్యమగుప
ర్యంతము వ్రాయవలయును వాటిపైనితాళాంగములు గుర్తులు
గా వేయవలయును వాటిక్రిందిగళ్ళలో నొకటొకటిగా నంకెలు
వేయవలెను అందుక్రిందిపంక్తి విషమకోష్టములయందు చివర
రెండుగళ్ళు-8-4-12-గళ్ళునదిలి అంత్యాది సమగళ్ళయందు 3-8
12-గళ్ళకు ప్రతినిధిగా 3 7-11 చేర్చుకొనవలెను యీక్రిందిచ
క్రమును జూచినస్పష్టమగును. యీప్రతినిధియను ధృత మేరువు
నందు మాత్ర మేగలదు. ధృతాది మేరువులయందు ప్రతినిధిమా
త్రముయుండదు 95

చతురంగప్రస్తారపద్ధకము

○	।	○।	○○	○○○	।○○	○।○○	+	అంగశ్రేఢి
1	2	3	6	10	19	33	60	సంఖ్యశ్రేఢి
1	2	5	10	22	44	91	180	పాతాళము
1	3	7	16	34	72	147	298	సర్వపాతాళం

అంగములు	క్షేత్రము	ద్రు	ల	గు	ప్లు	సర్వపాతాళము
○	1	1	0	0	0	1
।	2	2	1	0	0	3
○।	3	5	2	0	0	7
○○	6	12	5	1	0	16
○○○	10	22	10	2	0	34
।○○	19	44	22	5	1	72
○।○○	33	91	44	10	2	147
+	60	180	91	22	5	298

								○○	
							◡○।○	1	8అ
						○।	1	0	7అ
					◡।	1	0	7	6అ
				।	1	0	6	0	5అ
			◡○	1	0	5	0	20	4అ
		○	1	0	4	0	14	0	3అ
	◡	1	0	3	0	9	0	22	2అ
	1	0	2	0	5	0	10	0	1అ
1	0	1	0	2	0	3	0	6	ఆహీనం

సీ. చతురశ్రజాదిగాజలగు జాతులయందు
ద్విగుణంబులై క్రియల్దేజరిల్లు
కళలనంబడుశీత కరరవిరుతునవ
వరశాస్త్రిభాణార్ణ వాక్షివిధులు
తాళమధ్యంబునదవులు కాలములయ
యదిమధ్య ధృతవిలంబంబులందు
మయకాలపును శిద్ధమనగజలంగును
ధృతమర్ధమగునందు దిష్టదురము
గీ. దీర్ఘు ణమగుచు విలంబమైదేజరిల్లు
యతియునాద్యంత మయములయందునెప్పు
సమము శ్రోత్రోవహము గోపుఛంబనంగ
తాళప్రాణంబు లిటుపదిదనరుసాంబ॥ 96

తా. చతురశ్రజాతిమొదలు కోనిగ్రమముగావక దాకంటె నొకటికి క్రియలురెట్టింపుగాయుడును యెట్లన చతురశ్రజాతికి 1 తిశ్రజాతికి 2 ఖండజాతికి 4 మిశ్రజాతికి 8 సంకీర్ణజాతికి 16 యిట్లగును వీటియందు కళలుక్రమముగా 1, 12, 6. 9, 6, 5,4,2,1, యిట్లగును తాళమధ్యంబునందుండు కాలములయయనంబడును అందుస్వభావజన్యమగునది మధ్యమకాలమనంబడును దానికిరెట్టింపుగాడు రయుసేయునది ధృతకాలమగును మొదటిదానికంటె దీర్ఘమగునది విలంబకాలమగును యతిమూడువిధంబులు 1సమయతి 2 శ్రోత్రోవహాయతి 3 గోపుఛయతి తాళాంగములలో మొదట గొప్ప సంఖ్యయుండు నేనిసమయతి మయమునన్న శ్రోత్రోవహాయతి అంత్యంబునన్న గోపుఛయతి యిట్లుదశప్రాణములు సంపూర్ణము॥ 96

ధృతాది మేరువులు.

4 చతురంగము
దృతమేరువు
సౌవర్ణమేరువు

								+	
							○○○	1	8దృ
						○○○	1	0	7దృ
					○○○	1	0	7	6దృ
				○○	1	0	6	0	5దృ
			○	1	0	5	0	20	4దృ
		1	1	0	4	0	14	0	3దృ
	○	1	0	3	0	9	0	25	2దృ
	1	0	2	0	5	0	12	0	1దృ
1	0	1	0	2	0	4	0	7	దృహీనం

5 చతురంగము
లఘుమేరువు
శంకర మేరవు

								+	
						○○	○○	1	4ల
				○○	○○	1	4	10	3ల
			○	1	3	6	10	18	2ల
	0	1	2	3	4	7	12	21	1ల
1	1	1	1	2	3	5	7	10	లహీనం

6 చతురంగగురుమేరువు
పద్మమేరువు

								+	
				○○	○○○	○○	○○	1	2 గు
		○	○	1	2	5	10	20	1 గు
1	1	2	3	5	8	14	23	39	గుహీనం

7 చతురంగప్లుతమేరువు
శంఖమేరువు

								+	
						○○○	○○○○		
○	[illegible]	○	○○○	○○○	1	2		5	1 గు
1	1	2	3	6	10	18	31	15	గుహీనం

8 చతురస్రజాతి పతకం

◡	○	○̆	।	˘।	o।	˘o।	8	అంగములు
1	2	3	6	10	18	31	56	సంఖ్య
1	2	5	10	22	14	91	180	పాతాళం
1	3	7	16	34	72	147	298	మహాపాతాళం

9 చతురశ్రజాతి ప్రస్తారమందు అనుధృతాద్యంగముల సంఖ్యదెలుపు పధకము.

అంగము	స్థానము	అనుద్రు	ద్రు	ల	గు	అనుద్రుతాంకము
◡	1	1	0	0	0	1
○	2	2	1	0	0	3
○̆	3	5	2	0	0	7
।	6	10	5	1	0	16
˘।	10	22	10	2	0	34
o।	18	44	22	5	0	71
˘o।	31	89	44	10	0	143
8	56	174	89	22	1	286

10 తిశ్రజాతి అనుధృతమేరువు

						8	
					o।	1	6అ
				˘।	1	0	5అ
			।	1	0	5	4అ
		○	1	0	4	4	3అ
	◡	1	0	3	3	6	2అ
	1	0	2	2	3	6	1అ
1	0	1	1	1	2	3	అహి

11 ద్రుత మెరువు.

							Ȣ			
						⫯	ŏ	1	ద్రు	4
				।	ˇ।	1	4	10	3	ద్రు
		○	ŏ	1	3	6	10	18	2	ధ్రు
	◡	1	2	3	4	7	12	19	1	ధ్రు
1	1	1	1	2	3	4	5	8	ద్రు	హీన

12 లఘుమేరువు.

							Ȣ		
			।	ˇ।	⫯	ọ̆	1	2	ల
◡	○	ŏ	1	2	5	10	20	1	ల
1	1	2	3	5	8	13	21	35	ల హీనం

13 గురుమేరువు.

							Ȣ		
◡	○	ŏ	।	ˇ।	⫯̣	ŏ	1	1	గు
1	1	2	3	6	10	18	31	55	గు హీనం

14 తిశ్రజాతిపధకం

ˇ।	○	।	ˇ।	⫯	Ȣ	అంగశ్రేణి
1	2	4	7	13	25	సంఖ్యశ్రేణి
1	2	5	12	26	56	పాతాళం
1	3	8	19	43	95	మహాపాతాళం

15 త్రిస్రజాతిఅద్రుతాద్యగములసంఖ్య పథకము.

అంగ	భేద	అను	ద్రు	ల	గు	ఆద్యంతం
◡	1	1	0	0	0	1
○	2	2	1	0	0	3
।	4	5	2	1	0	8
ϒ	7	12	5	2	0	19
♀	13	26	12	5	0	43
8	25	56	26	12	1	5

త్రిశ్రజాతిద్రుమెరప్రవాళమెరువు

16

				ϒ	♀ 8	1	3 ద్రు
		○	।	1	3	6	2 ద్రు
	◡	1	2	3	6	11	1 ద్రు
1	1	1	2	3	4	7	ద్రుహీనం

త్రిశ్రజాతి లఘుమెరువు దీపక మెరువు

17

			।	ϒ	♀ 8	1	2 ల
	◡	○	1	2	5	10	1 ల
1	1	2	3	5	8	14	లహీనం

18 త్రిశ్రగురుమెరువు దనుమెరు.

◡	○	।	ϒ	♀ 8	।	1	1 గు
1	1	2	4	7	13	24	గుహీనం

మిశ్రజాతి మొదలగునవి యీప్రకారము వూహింపవలెను.

సీ. కాకపాదమునందు గలుగు భేదములెల్ల
యాదితాళములంచు యనిరిబుధులు
దృతహీనమైనచో ధృవభేదము లేయగు
నటప్లుత భేదములనగ జెల్లు
గురుధృత భేదముల్గు దురుగామఠిమగు
న్ద్రిపుటగురువునందు దేజరిల్లు
లఘు ధృత భేదములగు రూపకంబన
లఘు భేద మేక తాళంబులగును

గీ. వరుస బ్రాంహ్మణ రాజన్యవైశ్యశూద్ర
సంకరకులోద్భవములంచు సంస్తుతింప
బడునుచతురస్రతిస్రంబు బరగఖండ
మిస్రసంకీర్ణముల నంగ మెరయుసాంబా

తా. కాకపాదమును బ్రస్థరింపగా బుట్టు భేదంబులన్నియును ఆదితాళం
బులనియును నందు నకధృతమును తగ్గించి బ్రస్థరించిన భేదంబుల
న్నియును ధృవతాళ భేదంబులనియును ప్లుతప్రస్థార భేదంబులు
అటతాళ భేదంబులనియును గురుధృత భేదములు మఠమితాళ భే
దంబులుగాను గురుప్రస్థార భేదంబులు త్రిపుటతాళ భేదంబులుగా
ను లఘు ధృత భేదములు రూపక తాళ భేదంబులుగాను లఘుప్రస్థా
ర భేదములు యేకతాళ భేదములుగాను కొందరుపూర్వభరతాచా
ర్యులు జెప్పిరి చతురస్రజాతి బ్రాంహ్మణజాతిగాను తిస్రజాతి క్షత్రి
యజాతిగాను ఖండజాతి వైశ్యజాతిగాను మిశ్రజాతి శూద్రజాతి
గాను సంకీర్ణజాతి సంకరజాతిగాను చెప్పిరి॥ 96

సీ. తగణప్లుతంబుల తనరుచంచత్పుట
చలగుభగురులు చాచత్పుటంబు

ప్లుతలఘుతగణంబు ప్లుతలనయముపట్టి
తాపుత్రికనగను తనరుచుండు
మగణంబునాద్యంత మగుప్లుతంబులగూడ
నదియుసంపద్వేష్ట మనగదనరు
మగణముద్ఘట్టమునంగ నుజంనొందు
నాదితాళంబగు నరయలఘువు
గీ. దర్పణేభగుదుగధృత ల్ద్రవులుగురువు
మరివిరామాంతధృతలఘు మండనగును
నరయనాద్యంతలఘువన ల్ద్రుతముల
శింహ్వాలీలయునగు ననజెల్లుసాంబా॥ 98

మార్గతాళములు		దేశీయతాళములు
చంచత్పుట	8 8 4-12	అదితాళం-4-
చాచతుపుట	8_4-4 8	దర్పణెభ -2.2 8
షట్పితాపుత్రిక	12 4.8 4-4-12	మండనం -2 4-1-
సంపద్వేష్టము	12-8 8_8-12-	శింహ్వాలీల-4-2 2-2-4-
ఉద్ఘట్టము	8 8-8.	

సీ. కందర్పతాళంబు కగుధృతద్వందంబు
మగణంబునకు పూర్వమమరునేని
ప్రత్యంగతాళమై ప్రబలునుమగణంబు
వెలిలఘుద్వందంబు వెలయునేని
నందువిరామాంత్యమగు గజలీలందు
లఘు గురుప్లుత త్రిభిన్నంబటండ్రు
లఘుధృతదుగగురులగు వీరశౌర్యంబు
యంత్యవిరామంబు లఘుయుగంబు

గీ. హంసలీలయనంగ జెన్నలరుచుండు
వర్ణభిన్నంబుధృత లఘుబాహుగురులు
నగణమాద్యంత ధృతలనున్నతిబెసంగి
లగణప్లుతములురాజ లీలయగుసాంబ॥ 99

కందర్పతాళం 2-2-8-8-8	సింహవిక్రమం4-2-8-8
ప్రత్యంగతాళం8-8-8-4-4	హంసలీల 4-4-1
గజలీలతాళం 8-8-8-4 4	వర్ణభిన్న2-2-4-8
త్రిభిన్నతాళం 4-8 12	రాజలీల 2 4.4-4 2 4 12

సీ. రంగజ్యోతకమనరంజిల్లు మగణంబు
లలితలఘుప్లుతలను బెనంగ
రాజతాళంబనరాజిల్లు గురుప్లుత
కరనేత్రధృతప్లుత గలయుగంబు
వరవర్ణినీయనవ్వడు వార్ధిధృతలను
గురువునంత్యంబును గూర్చునేని
మదనమోదినియన న్మహిం బ్రకాశించు
జలజద్వయంబున జంన్ను మీరి
గీ. భగణయుగధృత గురువుతో బరగునేని
లఘువుధృతనేత్రే సగణంబులయ్యెనేని
తగణవార్ధివిరామ ము ల్తనరునేని
సతప్లుతలవర్ణ మాలలౌసతముసాంబ॥ 100

రంగజ్యోతకం 8 8 8 4 12
రాజతాళం 8 12 12 2 2 8 4 12 12
వరవర్ణిని 2 2 2 2 8
మదనమోదిని 4 8 4 4 4 8 4 4 8 4 4 4 8 4

బ్రాహ్మణవర్ణమాల8 4 4 8 4 4 2 8
క్షత్రియవర్ణమాల 4 2 2 4 4 8
వైశ్యవర్ణమాల 8 8 4 1 1 1 1
శూద్రవర్ణమాల 8 8 4 8 4 8 12

సీ. రంగప్రదీపమైరంజిలు తగణంబు
గురుద్రుతల స్త్య మున్గూర్చు సేని
హంసనాదంబనగు లఘు ద్రుతములు
భుజవ్యోమగురుల బెంపొదవు సేని
యలగురుగణము:లుయగు శింహ్వానాదంబు
మల్లికామోద మనంజలంగు
లలచతుధృతలజెన్న లరుసాల్వపులీల
లఘు ద్రువారి ధిధృతలనుజలంగ

గీ. రమ్యభుజఘృత లఘుద్రుతురంగలీల
తనరురంగాభరణ సంజ్ఞాతలద్రుతములు
లగణలఘుగురుద్రుతములు తగుజయశ్రీ
నగుజయానందలల మగణములుసాంబా 101

తా॥రంగప్రదీపం 8 8 4 8 12, సాల్వపులీల4 2 2 2 2
హంసనాదం 4 12 2 2 8, తురంగలీల2 2 4
శింహ్వానాదం4 8 8 4 8 రంగాభరణం 8 8 4 4 12
మల్లికామోదం 4 4 2 2 2 2 జయశ్రీ 4 8 8 4 8 12
జయానంద 4 4 8 8 8

సీ. లఘుధృతద్వంద్వంబు లగుప్రతితాళంబు
మకరందతాళమై సన్నలంగు

ధృతయుగనగురులుదిన మంగళంబగు
సగణద్వయంబునసమ్మదముగ
లఘుగురుప్లుతగురు లఘుప్లుతంబులచేత
కీర్తియనంగను కీర్తిగాంచు
ప్లుతగురుప్లుతగురు లొప్పలువిజయసంజ్ఞ
వీరమర్యసగను వేలయుసనలు
గీ. భగురుయుగ్మంబు నీరదంబగునగురువు
నగణమునుగూడ ప్రతికీర్తినాజలంగు
జగణలఘుధృతయుగళంబు జయమటండ్రు
ఖభుజలఘు బాహువులు కుధుక్కగునుసాంబా॥ 102

తా. ప్రతితాళం 4 2 2
మకరదం 2 2 4 4 4 8
దినమంగళం 4 4 8 4 4 8
కీర్తి 4 8 12 8 4 12
విజయ 12 8 12 8
వీరమర్దిని 4 4 8 4 4 4
నీరదము 8 4 4 8 8 4 4 8
ప్రతికీర్తి 4 4 4 8 4 4 4
జయ 4 8 4 4 2 2
కుడుక్క 2 2 4 4

సీ నగణప్లుతాఖ్యలు నగురుయుగ్మకృత
ద్రులప్లుతలఘువులు తపలయుగము
నగుశింహ్వానందన మనగనిస్సాకరం
లఘుధృగ్విరామం బులలరుసేని
భలప యమలనెన్న బడుశింహ్వాక్రీడన
జ్ఞగము త్రిభంగియై జలగుచుండు
నగణంబులఘుప్లుతల్న రయ్యశ్రీరంగంబు
రతిలీలసగణంబు రగణయుగము
గీ. నాల్గుబిందులుగురువును నగునురమ్య
తాళమనగను ధృతయుగ్మతతియగణము

ధరపరాక్రమ తాళమైదనరుచుండు
షగునులఘు దుగలను శుభంబరునుసాంబా 103

తా. శింహ్వానందన 4 4 8 12 2 8 4 8 8 2 2 8 8 4 4 12 4 8 8 4 12 4 4

నిస్సాకరం 4 1 1
శింహ్వక్రీడ 8 4 4 4 12 4 8 8
త్రిభంగి 4 8 4 8
శ్రీరంగం 4 4 4 4 12
రతిపీల 4 4 8 8 4 8 8 4 8
రమ్యం 2 2 2 2 8
పరాక్రమం 2 2 4 8 8
శుభం 8 8 8 4 4

సీ. తలము శ్రీకీర్తి నాదగుచతుర్బిందువు
ల్పాద్యంత్తగురు వులసమరుసేని
బిందుమాలినియ నంబేరొందులఘుయుగ్మ
దృగ్విరామాంబోధి ధృతలసమము
లలసభ ద్వ్యాప్లుతలను లక్ష్మీలీలగ
అభినందతాళమాల లసలసలు
నుద్వీక్షణంబనను చితమానగణంబు
గురుధృతప్లుతములు ఘూర్జరంబు

గీ. అంతగప్రక్రీడధృత విరామాంతధృతయు
మల్లతాళంబునగునయ మాంత్యలఘువు
దీపకంబగుధృతయు గద్విలఘుగురువు
నగణాలఘురువులు నటనంబుసాంబా॥ 104

తా. శ్రీకీర్తి 8 8 4 4
బిందుమాలిని 8 2 2 2 2 8
సమతాళం 4 4 1 1 2 2 2 2
లక్ష్మీలీల 4 4 4 4 4 8 4 4 12 12

అభినంద ·4 4 4 4 4 4 4 4 8
నుద్వేక్షణం 4 4 8
ఘూర్జరం8 12 12
అంతరక్రీడ 2 1 2
దీపకం 2 2 4 4 8
మల్లతాళం 4 4 4 4 4 4 4 8 4 4 4
సటతాళం 4 4 4 4 8

సీ. లఘుధృతసగణంబు లగునందితాళంబు
లఘుధృతశృతి గురులగులతాంగి
ఖండకంకాళంబు కగులఘుయగణంబు
ధృతయేకతాళనై దెజరిల్లు
నగగురువుల చేతనగును కంకాళంబు
తగణంబుసమమ నతగునటండ్య
యగణంబు విషమంబు యగుచతుస్తాళంబు
గురుధృతత్రితయంబు గుదురుగాను
గీ. లఘువృప్లుతమున భంగతాళంబునగును
రాజలీలావిలాసంబు రగణధృతయు
లఘువిరామంబు లఘుసేఖరమనబగును
కరధృతవిరామములనుసంకరముసాంబా॥ 105

తా. నందితాళము4 2 4 4 8
లతాంగి 4 2 8 8 8 8
ఖండకంకాళం4 4 8 8
యేకతాళం 2
కంకాళం 8 8 8 8 8 8 8

సమకంకాళం8 8 4
రాజవిలాసం 4 4 2
లఘుసేఖరం4 1
సంకరం 2 2 1
విషమకంకాళం 4 8 8
చతుస్తాళం 8 2 2
అభంగతాళం 4 12

సీ. నగణనగణాను మగణము వసంతనగను
లలితంబుభుజధృత లఘుగురువులు
రమణీయ్యలఘుగురు లగురతితాళంబు
నాలుగంధృతల చేనగునుకరుణ
దగనారుధృతల చేతగునుపట్టాళంబు
కరిబిందులఘు ప్లుతల్కమలమగును
నయధృతలు జగణంబునారాయణి
పార్వతీనేత్ర మింపలరుచుండు
గీ. లముధృతాద్యంతములను జెంప్పలరునేని
నలసలంబులు యగుశివనందినియన
బాహ్యధృతప్లుతగురువులు భారతియును
గలపలంబులు గరుడంబుకగునుసాంబా॥ 106

తా. వసంత4 4 4 8 8 8 కమల2 2 4 12
లలిత2 2 4 8 నారాయణి2 2 4 8 4
రతీతాళం 4 8 పార్వతీనయనం 2 4 2
కరుణా 2 2 2 2 శివనందిని 4 4 4 4 4 4 8 4
పట్టాళం 2 2 2 2 2 2 కళ్యాణి 2 2 12 8
గరుడతాళం 8 4 12 4

యిదిశ్రీభార్గద్వాజ సగోత్ర పవిత్ర వేముల యజ్ఞేశ్వరతనూ
భవశీతారామశాస్త్రి విరచితంబగు
భరతసంగ్రహమునందు
తాళప్రకరణం
సంపూర్ణము

పాదప్రకరణము.

సీ. పరగ పాదాధ్యాయ పధతుల్వాచియింతు
వృథలకరణాంగ వ్యూహాలమరు
అంగవిక్షేపంబు ఆరభటీవృత్తి
ననుసరించిన భావమతిశయించి
తాళానుగుణముగా తనరెడినటుపాద
విన్యాసరూపమై వేలయుచుండు
నదితాండవంబన నలరునుమరిమూడు
దెరవులనద్దరనైజరిల్లు

గీ. అంగమాత్రాను విక్షేపణంబుచేత
నటునిపదకృతకర్మంబు నటనమగును
నతిమృదులరాగకరణ గుణావహంబు
కైశికియుతంబులాశ్యంబు కరముసాంబా॥ 107

తా. పాదాధ్యయంబునందు గలరీతులు చెప్పెదవినుము యెత్తిచేయ దగు కరపాదాన్వితంబగు దేహావిసేపములు ఆరభటీవృత్తి ప్రధానంబుగా భావమువృద్ధిచెంది
తాళానువర్తియై ప్రకాశించు నటునిపాద విన్యాసరూపంబు తాండవంబనబడును నదియుమూడు రీతులై యుండును దేహావిక్షేపణముచేత నటునిపాదములచేత నాచరింపంబడు కర్మనటనమనంబడును అతికోమలంబుగాజూపు దేహావిన్యాసకర్మంబు కైశికివృత్తిప్రధానంబై లాస్యంబనబడును 107

సీ. వివిధరసాదుల వెలుగొందునాట్యంబు
శుభకార్యములయందు చూడదగును
పాదవిన్యాసంబు బరగందుద్వివిధమై
సమమువక్రముల నస్పష్మదముగ
నవినాల్గువిధముల సంగ్రబకాశించు
ముందువెన్కకు పార్శ్వములను చెంది
బ్రాణపంచకమందు బ్రబలునుపుంఖిత
సంఘట్టితంబు బ్రసారితంబు

గీ. లంఘనముకుంచితముల జెంన్నలరుకర్మ
మూడువిధములు మధ్యాగ్రమూలములను
దనరుదోధూయరక్తి విదారితప్ర
కంపమునువిశ్వృతము పంచకలలుసాంబా॥ 108

తా. అనేకవిధములగు రసాదులచే బ్రకాశించునాట్యమును శుభకా
ర్యములయందు చూడవలయును అందుపాదవిన్యాసంబు రెండు
విధములు 1 సమపాదము 2 వక్రపాదము అందువక్కొక
దానికి న్యాంస 4 విధములు 1 ముందుకు 2 వెనుకను 3 కుడి
ప్రక్కకు 4 యెడమప్రక్కకు పొందినాలుగువిధములు అందువ
క్కొకదానికి అయిదుబ్రాణములుగలవు 1 పుంఖితము 2 సంఘ
ట్టితము 3 బ్రసారితము 4లంఘనము 5కుంచితము అందునక్కొ
కదానికి కర్మమూడువిధములు 1 మూలమును 2 మధ్యమును
3 అగ్రమును పొందును వీటికికలలు అయిదువిధముగాగలవు
1 దోధూయము 2 రక్తి 3 విదారితము 4 ప్రకంపము 5 విశ్వృ
తము 108.

సీ. గురులఘుసమములగు శున్యాసత్రితయంబు
చటకము నాగహంసముక పోత
డోలానురూపమై దోచునుగమనంబు
మండలంబులు నాల్గమరుమణితము
వామావృతంబుగా వరవెడిజక్రంబు
దక్షిణావృతమనందగు ఘృణితము
పూర్వావృతంబై నపురుహూతమందురు
పశ్చిమావృతము గుపాటవంబు
గీ. తాళమానులను గ్రహజాతితతుల నేరిగి
పాదములచేత ప్రస్థారపంక్తిమాపు
ధీయుతులసంగతి నిదీని లెవియవలయు
పావకాద్యష్టవృత బింబిపాహిసాంబా॥ 109

తా. న్యాసం 3 విధములు 1 సమన్యాసం 2 లఘున్యాసం 3 గురున్యాసం వీటియందుగమనములు అయిదువిధములు పిచ్చుక పాము హంసపావురము వుయ్యాల విధములై యుండును వీటికిమండలములు నాల్గువిధములు యెడమవై పుగాదిరుగు చక్రము మణితమనియును కుడిగాదిరుగు చక్రము ఘృణితము ముందుకుదిరుగు చక్రము పురుహూతము వెనుకకుదిరుగు చక్రము పాటనము అనబడును యిందు తాళములవలెనె గ్రహజాతుల నేరిగి పాదములచేత ప్రస్తారరీతుల జూపుపండితుల సహాయముచేత యిందుగలవి సేవంబులు గ్రహింపవలయును 109

సీ. హరనాగధరశాలి హయనక్రోధివ
త్సరతపస్సుథపంచ మిత్రయుక్త
భానువారమునందు భక్తియుక్తంబుగా

భరతశాస్త్రార్థము ల్బరగగూర్చి
దశశతోత్తరము వైదగుసీసపద్యము
జ్జైసిసమర్పించె జెకోనుండు
ధరనిదినాచంద్ర తారకంబగుచును
నీకటాక్షంబు చేనెగడుగాత

గీ. భక్తియుతముగ దీనినిబఠన సేయు
బుణ్యబురుషులు వసుయశఃపూర్తి చెంది
ధరను శ్రీశైలవాసుని దయకు పాత్రు
లగుచు మోక్షపదంబు నందలరు సాంబ॥ 110

తా. 1811 శాలివాహనశకమునకు సరియగుక్రోధిసం॥ మాఘసుధ 5 భానువారము రోజునభరతశాస్త్రంబులెల్లను బరిశీలించి భక్తితో నూటపదికీశపద్యములను జేసిమీకు సమర్పణముగా వించెను దీనిగ్రహింపవలయును భూమియందు నీకటాక్షమువలన ఆచంద్రతారకముగానీగ్రంథముయుండుగాక భక్తితోనిది బఠనచేయు పుణ్యపురుషులు యశోధనవంతులై శ్రీశైలవాసునిదయకు పాత్రులై మోక్షమునొందుదురుగాక 110

యిదిశ్రీ భారద్వాజసగోత్ర పవిత్రవేదుల యజ్ఞేశ్వరతనూ
భవశీతారామశాస్త్రి విరచితంబగు
భరతసంగ్రహమునందు
పాదప్రకరణము
సంపూర్ణము

శ్రీసాంబ శివార్పణమస్తు

మంత్రతంత్రములు:— మంత్రరత్నాకరములు, మళయాళమంత్రములు, సమ్మోహన శాస్త్రము, సకలమంత్రోపాసనక్రమము వగైరా.

వేదాంతములు:— సీతారామాంజనేయ సంవాదము, శుష్కవేదాంత తమోభాస్కరము, బ్రహ్మవిద్య, కైవల్యనవనీతము, భగవద్గీత, ముముక్షుజనకల్పము, భంవాసేన్ దాసు తత్వములు, వేమనపద్యములు, శివగీత, సుజ్ఞానరత్నావళి వగైరా.

ఉపనిషత్తులు:— కొలది రకములు.

సంస్కృతకావ్యములు, నాటకములు:— నీతిశాస్త్రములు, భర్తృహరి సుభాషితము, రఘువంశము ఇంకా ఇతరములు.

వ్యాకరణము, అలంకారము:— శబ్దమంజరి వగైరా.

నిఘంటువులు, అమరము:- ఆంధ్రనామ సంగ్రహము, ఆంధ్రపదపారిజాతము, గురుబాలప్రభోధిక వగైరా.

ఆంధ్రగ్రంథములు:— అపూర్వ సంఘసంస్కరణము, భారతము, భాగవతము, రామాయణము, గుప్తభావప్రదీపిక, చాటుపద్య మణిమంజరి, శృంగారకంఠాబరణము, శృంగార రసాలవాలము, శృంగార సావిత్రి వ॥.

శతకములు:— కవిచౌడప్ప శతకము, కన్యకాంబతారావళి, కాళగుణాదర్శనము అను శ్రీ తిరుపతి వెంకటేశ్వర శతకము, పెద్దచ్చు శతకములు, టీకా తాత్పర్య శతకములు వగైరా.

కథలు, వచనములు:— నిజమైన కాశీమజలీ కథలు, కాశీరామేశ్వర యాత్రాదర్పణము, తెనాలిరామలింగని వింత కథలు, నలుగురు పక్షిర కథలు, మదనకామరాజు కథలు మొదలగు చాలారకములు గలవు.

నవలలు:— అనురాగవిపాకము, సుశీలామైనావతి, రాజమండ్రి, బెజవాడ, చెన్నపట్నము వగైరాలు ఎన్నోవందల నవలలు గలవు.

జీవిత చరిత్రములు: — ఆసియాఖండ విజ్ఞాన రహస్యములు, దేశనాయకుల చరిత్రలు వగైరా.

ఆనందమయములు:— పడకటింటి రహస్యాలు, సతీపతి కుతూహల రహస్యములు వగైరా.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;
బుర్జుపేట, విశాఖపట్నము.

డ్రామాలు:- బలిజేపల్లి, పానుగంటి, రామనారాయణ, చక్రావధానులు, కోలాచల, చిలకమర్తి, ద్రోణంరాజు, చెన్నపట్నం, కాకినాడ, బెజవాడ, రాజమండ్రి వగైరా ప్రాంతముల ఎన్నోవందల డ్రామాలుకలవు.

కీర్తనలు:- అద్యాత్మరామాయణము, కబీరుదాసు, భగవన్నామ, రామదాసు, హరిభజన, హరినామ వగైరా కీర్తనలు.

హరికథలు:- అనసూయ, చంద్రహాస, సావిత్రి, పెద్దదాసు, రుక్మాంగద వగైరాలు.

నాటకములు:- ధర్మాంగద, మైరావణ, నంతవేలూరు, ప్రహ్లాదలు, వీరభద్ర. రామ నాటకములు వగైరాలు.

పదములు:- కుశలాయకం, గంగావివాహము, వైకుంఠమహాత్మ్యం, శారదరామాయణము మొదలగునవి.

జంగంకథలు:- కాంభోజ, కామమ్మ, బొబ్బిలి, బాలనాగమ్మ, కుమ్మరి గుండయ్య వగైరా.

యక్షగానములు:- కపటవేశ్యా నాటకము, రుక్మాంగద, గరుడాచలము వగైరా.

పాటలు:- ఊర్మిళాదేవి. తులసిగోవిందము. పడవపాట. మేలుకొలుపులు. విచిత్ర విడికథ నవాలు. లడ్డూ. పకోడి నంవాదం చెన్నపట్నం. బెజవాడ. రాజమండ్రి. మొదలగునవి.

ద్విపదలు:- బాలభాగవతము. నలచరిత్ర. వగైరాలు.

సంగీతములు:- గాయనగాయనీయ పారిజాతము. సంగీతసర్వార్ధ సారసంగ్రహము. గానవిద్యావినోదిని. గట్టుపల్లివారివి మొదలగునవి.

వైదక గ్రంథములు:- బాహటము. చింతామణి. ప్రసిద్ధఆంగ్లేయఔషదయోగములు. వైద్యనిఘంటువులు. శుశృతశాస్త్రసంగ్రహం చెన్నపట్నం. రాజమండ్రి. బెజవాడ తదితర ప్రాంతముల వైద్య గ్రంథములు చాలకలవు.

జ్యోతిషగ్రంథములు:- కాలచక్రం. బృహజ్జాతకం. చెన్నపట్నం. బెజవాడ. రాజమండ్రి. కాకినాడ తదితర ప్రాంతముల వగైరా ఎన్నోకలవు.

ఆక్టులు, పాకశాస్త్రములు, ఫారములు. వర్తక మర్మములు మొదలగునవి.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ. బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.
జయశంకర్ అండు కంపెని; 13/79. బొడ్డురామయ్యగారి సందు;
బుర్జుపేట. విశాఖపట్నము.

బృహజ్జాతకము	2-0-0 గ్లేజు 3-0-0
కాలచక్రము	1-0-0 గ్లేజు 1-8-0
జ్ఞానప్రదీపిక అను మళయాళ ప్రశ్నలు	వెల 5-0-0
తిలకఫల విజ్ఞానమును పుట్టుమచ్చల ఫలము	0-3-0
కేరళపంచపక్షిప్రశ్న శాస్త్రము	0-8-0
రసయోగ రత్నాకరము	2-0-0
సుశ్రుత శారీరస్థానము	2-8-0
సర్పశాస్త్రము	0-8-0
షర్బత్ పాక రత్నావళి	0-6-0
సహదేవ పశుచికిత్స	0-6-0
వైద్య శతశ్లోకి	0-4-0, 0-6-0
అనుపాన మంజరి	0-8-0
నాడీనిదానము తాత్పర్యం	0-4-0
నాడీజ్ఞానము	0-4-0
బ్రహ్మవిద్య	0-2-0
శుష్క వేదాంత తమోభాస్కరము	3-0-0
సీతారామాంజనేయ సంవాదము వంగ శేషాచలశాస్త్రిగారి ఆంధ్రటీకా తాత్పర్య విశేషార్థ సమన్వితము	వెల 3-8-0 గ్లేజు 6-0-0
కైవల్యనవనీతము	5-8-0
ధ్యానామృతల	0-6-0
సమ్మోహనశాస్త్రము అందు అదృష్ట తాజము	1-8-0
అభ్యాసన చక్రము.	0-4-0

వేదాంత భక్తి కీర్తనలు	0-1-0
యాజుషప్రయోగ చింతామణి	2-0-0
ప్రేతచూడామణి	2-0-0
సకల మంత్రోపాసనక్రమము	0-6-0
దేవీస్తోత్రకదంబము	0-8-0
శివస్తోత్రామృతం	0-4-0
కవిచౌడప్ప శతకం	0-2-0
కల్కిపురాణము	0-12-0, 1-4-0
తెనాలిరామలింగని కథలు	0-4-0
రంగదాసు భజన కీర్తనలు	0-4-0
సుశీల మైనావతి	0-8-0
మరకతవల్లి	0-10-0
శమంతసేన	0-4-0
దొరికితివిరా దొంగ	0-6-0
నేనే దొంగను	0-8-0
విషాద వాసంతిక	0-6-0
వలపుల మడుగు	0-4-0
శకుంతల జనన నాటకం	0-8-0
వైకుంఠ మహాత్మ్యం	0-8-0
ఉషాకళ్యాణం బాణాసురయుద్ధం	0-12-0
కపటవేశ్యా నాటకం	0-10-0
మైరావణ నాటకం	0-8-0
ధర్మాంగద నాటకం (పాలుట్ల)	0-6-0
ఉషా నాటకం (తిరునగరు)	0-4-0
వీరభద్ర నాటకం త్వరకవి	0-10-0
పడకటింటి రహస్యాలు	1-0-0

ఇంకా అనేక రకములు గలవు.

కాలమానపరిస్థితుల ననుసరించి ధరలు మారుచుండును.

చిరునామా:— ఉప్పల లక్ష్మీకాంతమ్మ, బుక్ సెల్లర్ అండు పబ్లిషర్.

జయశంకర్, అండు కంపెని; 13/79, బొడ్డు రామయ్యగారి సందు;

బుర్జుపేట, విశాఖపట్నము.

నవీన ప్రింటర్సు, విశాఖపట్నం. 8-11-51.